



A Registered Telugu Christian Newspaper
R.N.I. No.: APTEL / 2004 / 13923
Being Circulated Around the World Among Telugu Christians

# క్రైస్తవ సమాజం

THE CHRISTIAN SOCIETY

సమగ్ర తెలుగు క్రైస్తవ సమాచార వార పత్రిక

ఎడిటర్ & పబ్లిషర్ : వేపూరి శ్యామ్ సుధాకర్ పేజీలు : 12 సంపుటి : 6 సంచిక : 243-244

**Christhava Samajam** Regd. Office Address **:** # 11-6-26/1, Gandhinagar-2, **NARSAPUR-534 275**, W.G.Dt.,A.P., INDIA. Mobile: **+91 99630 69484** E-mail: **csamajam@gmail.com**, Website: **www.csamajam.com**




# తరలిపోతున్న తరం

## భవిత ప్రశ్నార్థకం



ఆచార్య ఆరార్కే మూర్తి
జననం : 1926 ఫిబ్రవరి 29
మరణం : 2011 జూలై 15

డా॥ సిహెచ్. దేవానందరావు
జననం : 1932 ఆగష్టు 2
మరణం : 2011 జూలై 13

డా॥ బొంతు ధనరాజు
జననం : 1928 జనవరి 10
మరణం : 2011 ఆగష్టు 3

జూలై 4న తెలుగు గడ్డపై చివరి మిషనరీ కుమారి బీజేసీ టిల్స్లీ(83), జూలై 13న డా॥ సిహెచ్ దేవానందరావు, జూలై 15న ఆచార్య ఆరార్కేమూర్తి, ఆగష్టు 3న డా॥ బొంతు ధనరాజు ఇలా ఒకరి వెంబడి ఒకరు తమ భూలోకయాత్రను ముగించుకొని ప్రభువు పిలుపు అందుకుని వెళిపోతుంటే సగటు క్రైస్తవ విశ్వాసి గుండె బరువెక్కుతోంది. వారు ప్రభువు వద్దకు వెళ్ళిపోయారనే బాధతో కాదు. భౌతికంగా వారు తమకు దూరమయ్యారనే వేదనతోబాటు వారిలా జీవితాంతం నమ్మకంగా, దీక్షతో సేవచేసే వారు మనకు దొరుకుతారా అన్న ప్రశ్న నేడు యావత్ తెలుగు క్రైస్తవ సమాజాన్నీ వేదిస్తోంది. సేవా విలువలు నానాటికీ పతనమైపోతూ 'భక్తి'తో కూడిన సేవ దాదాపు అంతరించిపోయి 'భుక్తి'తో కూడిన సేవ జరుగుతున్న నేటి దినాల్లో మన పూర్వికుల్లాంటి త్యాగమూర్తుల్ని కనుగొనడం కష్టమనే చెప్పాలి. ఇప్పటికే స్వార్థపూరితంగా వాక్యాన్ని తమకనుగుణంగా, మతకిష్టమొచ్చినట్లుగా మలుచుకుని బోధించే బోధకులు ఎక్కువైపోయిన దినాల్లో ఉన్నాం. ఎంతో నిష్ఠగా, బాధ్యతతో, నిర్భయంగా, నిర్మోమాటంగా దేవుని వాక్యమందించిన ఉత్తములైన దైవ దాసులు, సంఘ సేవకులు ఒక్కొక్కరుగా తండ్రి యింటికి తరలిపోతుంటే, ఇక వాక్యాన్ని ఉన్నది ఉన్నట్టుగా, నిర్భయంగా వివరించి చెప్పగల్గిన బోధకుల కోసం భూతద్దం వేసి వెతుక్కోవలసిన పరిస్థితి దాపురిస్తుందేమో నన్న భయం భక్తిపరులైనవారి హృదయాలు భవిష్యత్తును తలచుకొని కలవరపడుతున్నాయన్నమాట వాస్తవం. *(వివరాలు 8 లో...)*

# మతోన్మాదుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న

# మత విధ్వంస వ్యతిరేక బిల్లు

## బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు

మతం పేరిట విధ్వంసం లేదా ఒక మతాన్ని గురిగా పెట్టుకుని పాల్పడే విధ్వంసాలకు చెక్ పెట్టేందుకు యుపిఏ ప్రభుత్వం 'కమ్యూనల్ వైలెన్స్ ఆర్ టార్గెటెడ్ బిల్ ముసాయిదాను రూపొందించింది. సోనియా గాంధీ నాయకత్వంలోని నేషనల్ అడ్వయిజరీ కౌన్సిల్ (ఎన్ఏసి) క్లియరెన్స్ ఇచ్చిన ఈ బిల్లును పార్లమెంటు మే 20వ తేదీన స్వీకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికిల్ 355 పరిధిలో రూపొందించబడి *(మిగతా 4 లో)*



బిల్లును వ్యతిరేకిస్తూ ఆయా రాష్ట్రాల్లో ఆందోళనలు చేపడుతున్న వివిధ మత సంస్థలు

ఆగష్టు 7 ఆదివారం కేరళలోని మంజేశ్వర్‌లోని హొసంగాడిలో ప్రదర్శన నిర్వహిస్తున్న హిందూ జాగృతి సమితి(హెచ్ఐఎస్)









## బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా నూతన ప్రధాన కార్యదర్శిగా

## డా॥ మణి చాకో్క ఎన్నిక



**బెంగుళూరు** : బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా నూతన ప్రధాన కార్యదర్శిగా రెవరెండ్ డా॥ మణిచాక్కో ఎన్నుకోబడినట్లు జూలై 29వ తేదీన ఒక ప్రకటన వెలువడింది. *(మిగతా 2 లో)*


## ఆంగ్ల క్లిష్ట పదాలను సులువుగా నేర్చుకొనుటకు

## ది యునిక్ ఇంగ్లీష్ ఎటిమొలాజికల్ డిక్షనరీ

ద్వితీయ ముద్రణ సిద్ధం




ఆంగ్లంలోని కఠిన పదాలను సులువుగా గుర్తుపెట్టుకోడానికి ఎంతో ఉపయోగకరమైన 'ది యునిక్ ఇంగ్లీష్ ఎటిమోలాజికల్ డిక్షనరి' ద్వితీయ ముద్రణ విడుదలై సిద్ధంగా వుంది. ఈ గ్రంథ రాజం ప్రథమ ముద్రణ 2003 మార్చిలో జరిగింది. ప్రథమ ముద్రణను పరిశీలించిన 'సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ ఇండియన్ & ఫారిన్ లాంగ్వేజెస్' ఇంగ్లీష్ ప్రొఫెసర్(రిటైర్డ్) వి. ప్రకాశం ద్వితీయ ముద్రణకు ప్రారంభ వాక్కులు వ్రాసారు. ఇటువంటి డిక్షనరీ ప్రపంచంలోనే ప్రప్రథమమైనదంటూ ఆయన పేర్కొన్నారు. ఈ డిక్షనరీకి ఇప్పటికే సుమారు 200యూనివర్శిటీల లైబ్రరీలలో చోటుదక్కింది. ఆంగ్ల పదాల ఉత్పత్తిని విశ్లేషించి, పదాల్లో ఇమిడివున్న బహుపదార్థాలను ఈ డిక్షనరీ ద్వారా మనకు తెలియజేయడమే కాకుండా ఎంతటి కఠిన పదాన్నైనా సునాయాసంగా గుర్తుపెట్టుకునేందుకు అనువుగా తయారుచేశారు. ఈ ద్వితీయ ముద్రణలో కొన్ని హీబ్రూ పదాలకు కూడా ఈ విధంగా అర్థాలు తెలియజేస్తూ అదనంగా కొన్ని పేజీలు పెంచారు. విద్యార్థులకు, పెద్దలకు, దైవసేవకులకు ఎంతో ఉపయోగపడే ఈ డిక్షనరీ కావలసిన వారు సంప్రదించండి.

**బి.థియోడోర్, ఎం.ఏ., బి.యిడి., థియో పబ్లికేషన్స్, దర్గారోడ్,**
**నర్సాపురం-534 275, ప॥గో॥జిల్లా. ఫోన్: 08814-276998 సెల్: 99491 34831**

# కళ్యాణ వేదిక

## వధువు కావలెను

| వరుని వివరములకు : (9290623270, 08814-220827) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 23 | వయస్సు : 18+ |
| ఎత్తు : 5'.10" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : చామన చాయ | రంగు : -- |
| విద్య : M.B.A., MLM., PGDCA | విద్య : -- |
| ఉద్యోగం : Working in Aditya Contructions | ఉద్యోగం : -- |
| కులము : పద్మశాలీ (క్రిస్టియన్) | కులము : Any Converted Christian |

| వరుని వివరములకు : (8125561363) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 27 | వయస్సు : 21+ |
| ఎత్తు : 5'.3" | ఎత్తు : 5'.0"+ |
| రంగు : ఎరుపు | రంగు : -- |
| విద్య : M.Sc., M.A., B.Ed., | విద్య : Any Degree |
| ఉద్యోగం : Lecturer in Pvt. PG College | ఉద్యోగం : Any Pvt./Govt. Job |
| కులము : క్రిస్టియన్ (మాదిగ) | కులము : క్రిస్టియన్ (మాదిగ) |

| వరుని వివరములకు : (9959220019) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 25 | వయస్సు : 22 |
| ఎత్తు : 5'.7" | ఎత్తు : 5'.2"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : M.B.A., | విద్య : Any Degree |
| ఉద్యోగం : Own Ministry, Hyderabad | ఉద్యోగం : -- |
| కులము : క్రిస్టియన్ | కులము : క్రిస్టయన్ (కుల ప్రసక్తి లేదు) |

| వరుని వివరములకు : (08978787789,09963747999) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 33 | వయస్సు : 30+ |
| ఎత్తు : 5'.6" | ఎత్తు : 5'.4"-5'.5" |
| రంగు : Fair | రంగు : Fair |
| విద్య : DME, BE-Mech | విద్య : Equilent or MBA / B.Sc,B.Ed., |
| ఉద్యోగం : Manager in Private Limited | ఉద్యోగం : Suitable |
| కులము : Coverted Christian (Born Again) | కులము : Coverted Christian (Born Again)- Kshatrya, Kammas, Patnaikas, Brahmin ect. |

| వరుని వివరములకు : (9393988586) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 30 | వయస్సు : 23+ |
| ఎత్తు : 5'.8" | ఎత్తు : 5'.2"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : M.Sc., (Computers) | విద్య : M.Sc., (Comp.)/M.C.A/B.Tech |
| ఉద్యోగం : Software Engeneer, working in Vietnam | ఉద్యోగం : -- |
| కులము : బి.సి(సి) మాల | కులము : క్రిస్టియన్ (మాల) |

| వరుని వివరములకు : (9849401080) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 26 | వయస్సు : 22/23 |
| ఎత్తు : 5'.6" | ఎత్తు : 5'.1"+ |
| రంగు : Fair | రంగు : Fair |
| విద్య : M.B.A | విద్య : B.A/B.Com/B.Sc |
| ఉద్యోగం : Director, Educational Institutions | ఉద్యోగం : -- |
| కులము : క్రిస్టియన్ (మాల) | కులము : క్రిస్టియన్ (మాల) |

| వరుని వివరములకు : (09329163855) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 29 | వయస్సు : 23+ |
| ఎత్తు : 5'.10" | ఎత్తు : 5'.3"+ |
| రంగు : చామన చాయ కంటే తక్కువ | రంగు : -- |
| విద్య : BE | విద్య : M.Sc., (Comp.)/M.C.A/B.Tech... |
| ఉద్యోగం : సాఫ్ట్‌వేర్ కంపెనీ, బెంగుళూరులో | ఉద్యోగం : -- |
| కులము : క్రిస్టియన్ (మాదిగ) | కులము : క్రిస్టియన్ (మాదిగ) |

## వరుడు కావలెను

| వధువు వివరములకు : (9704158507, 040 27630068) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 28 | వయస్సు : 29+ |
| ఎత్తు : 5'.4" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : ఫెయిర్ | రంగు : -- |
| విద్య : BHMS | విద్య : MBBS/Engineering/any Suitable |
| ఉద్యోగం : Private Practice | ఉద్యోగం : సేవాదృక్పథం కలిగివారైయుండాలి |
| కులము : క్రిస్టియన్ | కులము : క్రిస్టియన్ |

| వధువు వివరములకు : (08814 228822) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 24 | వయస్సు : 26-30 |
| ఎత్తు : 5'.2" | ఎత్తు : 5'.5"+ |
| రంగు : Fair | రంగు : Fair |
| విద్య : M.Sc., B.Ed., | విద్య : M.A./Any Post Graduation/Abouve |
| ఉద్యోగం : -- | ఉద్యోగం : Any Govt. Job |
| కులము : ఆదియాంధ్ర క్రిస్టియన్ (బి.సి (సి)) | కులము : క్రిస్టియన్(మాల) |

| వధువు వివరములకు : (9030707127) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 30 | వయస్సు : 30+ |
| ఎత్తు : 5'.2" | ఎత్తు : 5'.2"+ |
| రంగు : చామన చాయ | రంగు : -- |
| విద్య : -- | విద్య : -- |
| ఉద్యోగం : working as Staff Nurse (Govt.) | ఉద్యోగం : ప్రైవేట్/గవర్నమెంట్ |
| కులము : బి.సి (సి) ఆదియాంధ్ర క్రిస్టియన్ (మాదిగ) | కులము : బి.సి(సి) ఆదియాంధ్ర క్రిస్టియన్(మాదిగ) |

| వధువు వివరములకు : (9866912897) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 20 | వయస్సు : 25+ |
| ఎత్తు : 5'.0" | ఎత్తు : 5'.1"+ |
| రంగు : తెలుపు | రంగు : తెలుపు |
| విద్య : Inter 2nd Year | విద్య : Any Graduation |
| ఉద్యోగం : -- | ఉద్యోగం : జాబ్/బిజినెస్ |
| కులము : కైకాబత్తుల(క్రిస్టియన్) | కులము : కైకాబత్తుల(క్రిస్టియన్)/ఓ.సి |

# బిషప్ జాన్ ములగాడ సేవలు మరువలేనివి

## ద్వితీయ వార్షిక జ్ఞాపకార్థ సభలో వక్తలు

*డి. ఉదయ భాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం' ఏలూరు*

**ఏలూరు** (ప॥గో॥జిల్లా) : రోమన్ కేథలిక్ ఏలూరు ప్రథమ పీఠాధిపతిగా బిషప్ జాన్ ములగాడ కుల మతాలకతీతంగా పేద వర్గాలకు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని రోమన్ క్యాథలిక్ మిషన్(ఆర్సీయం) ఫాదర్లు జ్ఞాపకం చేశారు. స్థానిక గ్జేవియర్ నగర్‌లో గల బిషప్ జాన్ స్మృతివనంలో దివంగత బిషప్ జాన్ ములగాడ ద్వితీయ వార్షిక జ్ఞాపకార్థ సభను ఆగష్టు16వ తేదీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, ఫాదర్‌లు, ఇతర డినామి నేషన్లకు చెందిన సేవకులు పాల్గొని ములగాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బిషప్‌గా ఉంటూ ఏలూరు పీఠం యొక్క కీర్తి ప్రతిష్ఠలను దశదిశలకు విస్తరింపజేసిన మహనీయుడు ములగాడ అని పలువురు అన్నారు. ఈ సందర్భంగా స్మృతివనం ప్రాంగణంలో మొక్కలు నాటి పేదలకు అన్న దానం చేశారు. అలాగే నగరంలోని ఆర్సీయం పాఠశాలలలోని విద్యార్థినీ విద్యార్థులకు 'ప్రేమ, సేవ ద్వారా సమాజ పురోభివృద్ధి' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమాన్ని సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ కరెస్పాండెంట్ ఫాదర్ బాల సమర్థవంతంగా నిర్వహించి బిషప్ ములగాడ అభిమానుల అభిమానాన్ని సొంతం చేసుకున్నారు.

తొలుత 'సిటీ హెల్త్ సెంటర్'లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మోస్ట్ రెవరెండ్ మాథ్యూ చెరియన్ కున్నెల్, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ నిర్మలపతిరాజు, అమలోద్భవి గురుమండల అధికారి ఫాదర్ జి.మోజెస్, ఫాదర్ జాన్ పీటర్, ఫాదర్ రత్నరాజు, అబ్రహాం మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరులో 'హగ్గయి ఇనిస్టిట్యూట్' రాష్ట్రీయ సౌవార్తిక నాయకత్వ సదస్సు

**నర్సాపురం**(ప॥గో॥జిల్లా) : 'హగ్గయి ఇనిస్టిట్యూట్' (హెచ్ఐ) నర్సాపురం అలుమ్నై ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకమైన హగ్గయి ఇనిస్టిట్యూట్ రాష్ట్రీయ సౌవార్తిక నాయకత్వ సదస్సు 2011 అక్టోబరు 5 నుండి 9 వరకు జరగనుందని హెచ్ఐ నర్సాపురం అలుమ్నై ప్రెసిడెంట్ దాసరి దేవరాజు తెలిపారు. నర్సాపురం బెరాకా ఒకేషనల్ కాలేజీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు రెండు లక్షల రూపాయిలు ఖర్చు కాగల ఈ సదస్సులో కేవలం 35 మంది మాత్రమే పాల్గొనడానికి అవకాశం ఉందని ఇప్పటికి పది రిజిస్ట్రేషన్స్ పూర్తి అయిపోయాయని ₹ 5 వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ పొందవచ్చని, ఎవరికైనా స్పాన్సర్ చేసి కూడ పంపవచ్చన్నారు.

పరిశుద్ధాత్మ శక్తి ద్వారా సువార్త అందని ప్రాంతాలలోవున్న భిన్న సంస్కృతుల వారి మనోభావాలు దెబ్బతినకుండా నొప్పించక వారికి సువార్తను అందజేయాలనే దర్శనంతో సౌవార్తీకరణకు అనువుగా నాయకత్వ లక్షణాలను, నైపుణ్యాన్ని పెంచుతూ నాణ్యమైన నాయకులను అందించే దిశగా సుమారు ఐదు దశాబ్దాలుగా ముందుకు సాగుతున్న హెచ్ఐలో అనేక మంది నిష్ణాతులైన బోధకులున్నారు. వారి బోధనా పద్ధతులు, విధానాల ద్వారా ఈ సదస్సులలో సౌవార్తీకరణకు అవసరమైన సమర్థ నాయకత్వాన్ని పెంపొందిస్తారు. స్థానికంగా, రాష్ట్రీయంగా, దేశీయంగా, అంతర్జాతీయంగా జరిగే ఈ సదస్సుల ద్వారా ఇప్పటికే అనేకులు సమర్థవంతమైన నాయకులుగా తయారయ్యారు.

సాధారణంగా రాష్ట్ర స్థాయిలో జరిగే సదస్సులు ఆంగ్లంలో జరుగుతుంటాయి. అయితే అక్టోబరులో జరిగే ఈ హెచ్ఐ రాష్ట్ర సదస్సు మాత్రం తెలుగులో జరుగుతుందని దేవరాజు తెలిపారు. గోదావరి నదీ తీరాన చించినాడ బ్రిడ్జ్ సమీపంలోగల దిండి గ్రామంలో హరిత కోకోనట్ కంట్రీ రిసార్ట్సునందు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా నూతన ప్రధాన కార్యదర్శిగా

## డా॥ మణి చాక్కో ఎన్నిక

***(మొదటి పేజీ తరువాయి)*** ఇప్పటి వరకు బైబిల్ సొసైటీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న డా॥ బీకే ప్రమాణిక్ స్థానం ఖాళీ కావడంతో, బెంగుళూరు కేంద్రంగా గల ఒక 'ఎక్యుమెనికల్ క్రిస్టియన్ సెంటర్'కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న డా॥ చాక్కోను ఆయన స్థానంలో ఎన్నుకున్నారు.

డా॥ చాక్కో 'చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా'(సీఎస్ఐ)కు చెందిన అభిషిక్త దైవసేవకుడు. బాగా సుపరిచితుడైన వేదాంత పండితుడు. ఈయన కలం నుండి సాంఘికపరమైన, వేదాంతపరమైన ఎన్నో రచనలు, ఉద్గ్రంథాలు వెలువడ్డాయి. డా॥ చాక్కో లండన్‌లోని 'కింగ్స్ కాలేజీ' నుండి పీహెచ్‌డీ చేశారు. 2001-2066 మధ్య కాలంలో ఆయన పాతనిబంధన పండితునిగా 'గురుకుల్' వేదాంత కళాశాలలో పనిచేశారు. ఇదే కళాశాలలో 16 ఏళ్ళపాటు ఫ్యాకల్టీ మెంబర్‌గాను, అనేక సంవత్సరాలు పాతనిబంధన హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్‌గాను సేవలందించారు. అంతేకాకుండా బెంగుళూరులోని 'సౌత్ ఏషియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ క్రిస్టియన్ స్టడీస్'(ఎస్ఏఐఏసీఎస్) సభ్యునిగా ఉన్నారు. 'మద్రాస్ క్రిస్టియన్ కాలేజీ' ఎగ్జిక్యూటివ్ బోర్డ్ మెంబర్‌గా కూడా సేవలందిస్తున్నారు.

చర్చిలతోను, ఇండిపెండెంట్ సంఘాలు, గృహ సహవాసాలతోను బైబిల్ సొసైటీకి ఉన్న అనుబంధాన్ని మరింత పెంచడానికి కృషి చేస్తానని, వేదాంత కళాశాలలతో మాత్రమే కాకుండా సాధారణ కాలేజీలతో కూడా ప్రాథమికంగా అనుబంధాన్ని ఏర్పరుస్తానని, ప్రాముఖ్యంగా సంస్థలు-సంఘాల మధ్య సంబంధాన్ని ఏర్పరచడమే నా ప్రధాన లక్ష్యమని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

1811 సంవత్సరంలో కలకత్తాలో స్థాపించబడి అనేక సంవత్సరాలుగా ఎన్నో భారతీయ భాషల్లోకి బైబిల్‌ను తర్జుమా చేసి అందించిన ఘన చరిత్ర బైబిల్ సొసైటీకుంది. బెంగుళూరు ప్రధాన కార్యాలయంగా 15 ఆగ్జిలరీలు మరియు అండమాన్ నికోబార్ దీవుల్లో సహితం ప్రాంతీయ కార్యాలయం కలిగివుంది.

రెండు వందల సంవత్సరాల ఘన చరిత్ర బైబిల్ సొసైటీలో కొన్ని చీడపురుగులు, మేకవన్నె పులులు ఉంటాయన్న సంగతి నూతన కార్యదర్శి గమనించి ఇంత వరకు బైబిల్ సొసైటీని భ్రష్టుపట్టించే అనేక అంశాలు ఎక్కడెక్కడ చోటుచేసుకున్నాయో గమనించుకుంటూ దేవుని అత్యంత పవిత్ర లేఖనాలను ప్రచురించే సంస్థగా అత్యంత పారదర్శకతను పాటించి కుంభకోణాలు, లుకలుకలు, దుష్ట రాజకీయాల నీడలు దానిపై పడకుండా చూసుకుంటూ, కాగితాలపై లెక్కలు సరిపెట్టి జనాన్ని మెప్పించడం కాక దేవునికి లెక్క అప్పజెప్పాలనే భయంతో, భక్తితో నిష్కల్మషంగా, దేవుని మెప్పించే విధంగా డా॥ చాక్కో పదవీకాలాన్ని పూర్తిచేసుకోవాలని, మరిన్ని అవసరమైన భాషల్లోకి బైబిల్‌ని తర్జుమా చేసి అందుబాటు ధరల్లో జనానికి అందించాలని యావత్ క్రైస్తవ సమాజం కోరుకుంటోంది.

**మీ పిల్లల వివరాలు పై విధంగా 'క్రైస్తవ సమాజం' కు తెలియజేయండి.**
**మీరు పత్రిక చందాదారులైయుండి, రూ.50/- ప్రచురణ ఖర్చుల నిమిత్తం పపించండి.**
**సులువైన మార్గంలో మంచి సమాచారం అందుకోండి.**

**అడ్రస్ : 'క్రైస్తవ సమాజం', కళ్యాణవేదిక, 11-6-26/1,**
**గాంధీనగర్-2, నర్సాపురం-534 275, ప॥గో॥జిల్లా. సెల్ : 9963069484**

**'క్రైస్తవ సమాజం' వెబ్‌సైట్ మీ తోటి క్రైస్తవులకు పరిచయం చేయండి : www.csamajam.com**




# నాడు - నేడు

ఒక్క మౌస్ క్లిక్‌తో రక్షణ పొందడం జరిగిపోతుంది. ఎక్కడో ఓ చోట ఒక్క మునుగు మునిగితే లేక నాలుగు చుక్కలు మీద చల్లించుకుంటే బాప్తీస్మం తంతు కూడా పూర్తయి పోతుంది. అదీ వీలుపడితేనే. ఆ మరుక్షణమే దేవుని దర్శనం కూడా కలిగిపోతుంది. ఇంతకూ ఆ దర్శనమేటంటే-దేవుడు తనను సేవ కొరకు పిలుస్తాడు, ప్రజలందరికీ రక్షణ సాక్ష్యం వినిపించమంటాడు. అక్కడి నుండి సభలు, సమావేశాలు, టి.వి. కార్యక్రమాలతో బిజీబిజీగా ఉందే దైవసేవకుడుగా మారిపోవడమే కాదు, దేవుడూ తనూ అనుదినం అనేక విషయాలు పర్సనల్‌గా మాట్లాడుకుంటూ ఉంటాం. అలా మాట్లాడుకునే తరుణంలో దేవుడు ఒక రోజు తనతో నీకు స్వస్థతా వరం ఇస్తున్నాను తీసుకో, ఇకనుండి నువ్వు ఎక్కడ వేలుపెడితే అక్కడ స్వస్థతనిస్తానని చెపుతాడు. లేదా ఫారిన్ అడ్రసు అనుగ్రహిస్తాడు. సేవ చేయమని.... ఈ పరిణామమంతా జస్ట్ ఓ ఆరు నెలలు తిరక్కుండానే అయిపోతుంది... ఈ సోదెంతా ఏమిటనుకుంటున్నారా? ఇది సోదె కాదు. నడుస్తున్న వాస్తవం. దైవసేవకుల మని చెప్పకుంటూ తిరిగే ఇలాంటి కోకొల్లల మంది నేడు మన చుట్టూ కనబడతారు.

టెక్నాలజీలో వేగం పెరగొచ్చు. సైన్స్ కాంతి వేగంతో పరుగులు తీయొచ్చు. మనిషి యంత్రాలపై అతిగా ఆధారపడనూ వచ్చు. కాలాలు, కాల గమనంలో వచ్చిపడే ఈ మార్పులు సువార్తను, దాని ఉద్దేశ్యాన్ని మార్చివేయకూడదు. మనిషి తాను జన్మ, ఖర్మ పాపి అని గుర్తెరిగి, పశ్చాత్తాపపడి, వాటిని దైవసన్నిధిలో ఒప్పకుని, విడిచిపెట్టి, క్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించి, తన హృదయంలో చేర్చుకొని, బాప్తీస్మం ద్వారా తాను పాత బ్రతుకు విడిచి క్రీస్తు అనుగ్రహించే క్రొత్త జీవితంలోనికి అడుగుపెట్టానని బహిరంగంగా సాక్ష్యమిచ్చి, క్రీస్తులో పరిపూర్ణుడగుటకు అనుదినము వాక్యములోను, ప్రార్థనలోను సహవాసములోను, రొట్టె విరుచుటలోను ఎదుగుతూ దేవుడు తనకు అనుగ్రహించిన తలాంతులను ఆత్మ వివేచనతో గ్రహించుకొని దేవుని చిత్తానుసారంగా, సంఘ క్షేమాభి వృద్ధి కొరకు పనిచేయాలి, దేవుని రాజ్య విస్తరణ కొరకు ఆత్మలను సంపాదించాలి. అంతే కాని, మన అహాన్ని ప్రదర్శించుకోవడానికి, డబ్బు, అంతకు మునుపు లేని పేరు ప్రతిష్టలు క్రైస్తవ్యాన్ని, క్రీస్తును అడ్డం పెట్టుకుని సంపాదించుకోవాలన్న ఆలోచనలు నేటి తరం ఎక్కువ మంది సేవకుల్లో కనబడుతోంది.

తమ సాక్ష్యాన్ని కాపాడుకుంటూ తమ జీవిత చరమాంకం వరకు క్రీస్తులో నమ్మకంగా జీవించి ఇదివరకెన్నడు దున్నని బీడు భూముల్లాంటి జనాంగాల మధ్య ఎన్నో శ్రమలనుభ వించి, కష్టించి సువార్త ప్రకటించి, సమాజానికెన్నో మేళ్ళు చేసిన మన ముందు తరాలను మనం ఆదర్శంగా తీసుకోవాలి. సుఖంగా, సులువుగా సేవ జరిగిపోవాలనే ఆలోచనలతో పెడ త్రోవలు పట్టి చేసే సేవ దేవుని సేవ అనిపించుకోదు. నిజమైన క్రీస్తు సేవ ఎప్పడూ కష్టాలతో, శ్రమలతో, కన్నీళ్లతో, త్యాగాలతో కూడుకున్నదై, నిరాడంబరంగా ఉంటుంది. క్రీస్తు కొరకు అట్టి త్యాగపూరిత, నిరాడంబర జీవితాలు జీవించిన మన ముందు తరాలను జ్ఞాపకం చేసుకోవడం మనకు ఆశీర్వాదకరం. వారి అడుగుజాడల్లో జీవించడం సంఘా నికి, సమాజానికీ దీవెనకరం.




### అంతర్యుద్ధంలో ఇరుక్కున్న ప్రపంచ శాంతి దూత

## రెడ్‌క్రాస్ చొరవతో బ్రతికి బయటపడ్డ కేఏ పాల్


రిక్సాస్ హోటల్‌లో కేఏ పాల్, ఆయనతోబాటు వెళ్ళిన అమెరికా కాంగ్రెస్ మాజీ సభ్యులు వాల్టర్ ఫాంట్రోయ్

ట్రిపోలి (లిబియా) : లిబియా పాలకుడు మోమ్మర్ గఢాఫీ మరియు తిరుగుబాటుదారుల మధ్య హోరాహోరీగా సాగుతున్న అంతర్యుద్ధాన్ని రూపుమాపి శాంతిని నెలకొల్పేందుకు గాను ఇరుపక్షాలతో మంతనాలు నెరపడానికి ఆగష్టు 12న లిబియా వెళ్ళిన ప్రపంచ శాంతి దూత కేఏ పాల్, ఆయనతోబాటు వెళ్ళిన అమెరికా కాంగ్రెస్ మాజీ సభ్యులు వాల్టర్ ఫాంట్రోయ్ ట్రిపోలి లోని రిక్సాస్ హోటల్‌లో ఇరుక్కుపోయారు. గఢాఫీ సేనలు రిక్సాస్ హోటల్ నుండి తిరుగుబాటు దారులపై హోరాహోరీ యుద్ధం చేస్తుండడంతో ఆ హోటల్ చుట్టూ తుపాకులు, బాంబుల మోతతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. వీరితోబాటు డజన్ల కొద్దీ జర్నలిస్టులు కూడా ఆ హోటల్‌లో చిక్కుకుపోయారు. చివరికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ చొరవతో ప్రాణాలతో క్షేమంగా బయటపడ్డారు.

## హిందూ మతాన్ని స్వీకరించిన సినీ నటి నయనతార

### భగ్గుమన్న క్రైస్తవ సంఘాలు

అనేక మతాలవారు, గొప్పగొప్ప సినీ నటులు సహితం క్రీస్తును అంగీకరించి విశ్వాసులుగా మారి విగ్రహారాధనను విడిచిపెడుతుంటే నాడు సినీ గాయకుడు జేసుదాస్, నేడు నయనతార అన్యులుగా మారి యేసయ్యను మరోసారి సిలువ వేస్తున్నారు.







నటి నయనతార క్రైస్తవ్యం నుంచి హిందూ మతంలోకి మారినట్లు ప్రకటించింది. చెన్నైలోని వాల్టాక్స్‌లోని ఆర్య సమాజంలో ఆగష్టు 7 ఆదివారం ఆమె ఈ కార్యక్రమం పూర్తిచేసింది. ఆర్య సమాజంవారు ఆమెకు శుద్ధికర్మ చేసి, హోమం నిర్వహించారు. హోమం సమయంలో మంత్రాలను ఆమె పునఃచ్చారణ చేసింది. ఈ విష యాన్ని ఆమె అభిమానులకు, కోలీవుడ్‌కు వివరించినట్టు తెలిసింది.

ఇదిలా ఉండగా నయనతార హిందూమంతలోకి మారడం పట్ల కేరళకు చెందిన క్రైస్తవ సంఘాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. నటదర్శకుడు ప్రభుదేవాతో కొంతకాలం ప్రేమాయణం జరిపిన నయనతార ఆయన్ను వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుంది. త్వరలో ఈ ప్రేమ జంట పెళ్ళి చేసుకోబోతోంది. ఈ నేపథ్యంలో నయనతార హిందూ మతాన్ని స్వీకరించడంపట్ల కేరళకు చెందిన క్రైస్తవ సంఘాలు మండిపడ్డాయి. మతం మార్చుకోమని ప్రభుదేవా ఒత్తిడి చేయడంవల్లే నయనతార ఈ చర్యకు పాల్పడి ఉండవచ్చని ఈ మేరకు క్రైస్తవ సంఘాల యూనియన్ కార్యదర్శి, ఆరాధన క్రైస్తవ చర్చి నిర్వహకులైన ఇనియన్‌జాన్ ఆరోపించారు.

'ఏదినమున ఏమి సంభవించునో అది నీకు తెలియదు' సామెతలు 27:1

'మొదటి వారు అనేకులు కడపటివారగుదురు. కడపటివారు మొదటివారగుదురు' మత్తయి 19:30

# నిజ స్వాతంత్ర్యం

(స్వాతంత్ర్య దినోత్సవ సందేశం)

బిషప్ డా॥ యేలూరి ఆశీర్వాదం, M.A., B.Ed., D.D.
Christian Marriage Licensee(RT No.:453/08)
సీతారాంపురం -534 280

*'దేశమా, దేశమా! దేశమా యెహోవా మాట వినుము'. (యిర్మీయి 22:29)*

పాఠకులకు 65వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మన భారత దేశానికి అనుగ్రహించిన స్వాతంత్ర్యమును బట్టి దేవ దేవునికి స్తోత్ర సహస్రములు.

'దేవా! మా దేశమును దీవించుము'. 'స్వాతంత్ర్యము నా జన్మ హక్కు'- బాలగంగాధర తిలక్.

'స్వేచ్ఛ- స్వాతంత్ర్యాలనేవి ప్రజాస్వామ్య దేశానికి ప్రాతిపదికలు' -అరిస్టాటిల్

'నాకు స్వాతంత్ర్యం యివ్వండి. లేదా నాకు మరణం యివ్వండి' -ప్యాట్రిక్ హెన్రీ (అమెరికన్ దేశ భక్తుడు)

***భౌతిక రాజకీయ స్వాతంత్ర్యం :***

స్వాతంత్ర్యం సిద్ధించిన విధానం ఆనాటి పరిస్థితులు, ఉద్యమాలు వగైరాలను గూర్చి వ్రాయడానికి చాల పేజీలు కావాలి (స్థలాభావం వలన వీలులేదు). ఎంతో కాలం నుండి ఎందరో దేశభక్తులు, నాయకులు, అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితం, భరతమాత దాస్య శృంఖలాలు తెంచివేయడం మనలను మనమే పరిపాలించుకునే స్వాతంత్ర్యం. ఇది ఏ ఒక్కరి వలననో హఠాత్తుగా ఒక్క రోజులోన రాలేదు. చిట్ట చివరకు 1947 ఆగష్టు 15 అర్థరాత్రి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఆ రోజు పర్వదినం. ఆ స్వాతంత్ర్య ఫలాలు మనం అనుభవిస్తున్నాం. చిరస్మరణీయులను దేశం మరచిపోయింది. వారి అడుగుజాడలను వదిలివేసింది.

క్రైస్తవులు దేశభక్తిపరులు. దైవ భక్తితోపాటు దేశభక్తి మెండు. మన పౌరస్థితి పరలోకమందున్ననూ మనం భారతీయ పౌరులము. మనము బాధ్యతతో ప్రవర్తించుదుము. జాతీయ సమైక్యత ముఖ్యం. ప్రాంతీయ, భాషాబేధాలు, కులమతాల చిచ్చు మనకు వద్దు. వైద్య, విద్యాది సేవలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి భీభత్సాలలో ఆదుకోవడంలో క్రైస్తవులు ముందంజ వేస్తారు. దేశంకోసం, అందరి కోసం ప్రార్థిస్తారు. 'నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుమనే' యేసు ప్రభువు ఆజ్ఞను శిరసావహిస్తూ, మదర్ థెరిస్సా వంటి ఉత్తముల స్ఫూర్తితో అజాత శత్రువులుగా సాగిపోతున్నారు. దుర్మార్గులను సన్మార్గులుగ చీకటిలో నుండి వెలుగులోనికి, నరక యాతనను తప్పించి పరలోక నిత్యజీవాలకు నడిపిస్తున్నారే కాని మతమార్పిడి చేయుటలేదు.

***నిజమైన స్వాతంత్ర్యం :***

ఆధ్యాత్మిక, ఆత్మ సంబంధమైన, అసలైన నిజ స్వాతంత్ర్యాన్ని ప్రతివారు పొందుకోవాలి. అది యేసు క్రీస్తు ద్వారానే సాధ్యం.

1. దాస్య విమోచన (1 కొరింథీ 5:7) 430 ఏళ్ళ తరువాత ఐగుప్తు చెర నుండి విమోచన
2. పాప దాస్య విమోచన (1 పేతురు 1:18-19, హెబ్రీ 2:14-15) యేసు రక్తం ద్వారానే.
3. సాతాను కట్ల నుండి విడుదల (లూకా 13:16)18 ఏళ్ళ నుండి సాతాను బంధకాల నుండి
4. సత్యము ద్వారా స్వాతంత్ర్యం (యోహాను 8:32-33) అసత్యం అనే అంధకారం నుండి (సత్యము అనగా యేసు (వాక్యం))
5. ఆత్మీయ స్వాతంత్ర్యం (గలతీ 5:13-14)
6. మహిమగల స్వాతంత్ర్యం (రోమా 8:20-23) దయచేసి చదవండి
7. పరి.పేతురు, అపో.పౌలు, యాకోబు హెచ్చరికలు, సలహాలు (చాలా రిఫరెన్సులున్నవి)
8. సిలువ ద్వారా స్వాతంత్ర్యం(సాతాను నుండి, వ్యాధి, శాపం, మరణం, తీర్పు రెండవ మరణం నుండి యేసు సిలువ రక్తం ద్వారానే)

క్రీస్తు ద్వారా మనకు స్వాతంత్ర్యం లభించింది. కాబట్టి మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడి క్రింద చిక్కుకొనకుడి (గలతీ 5:1)


Dr. YS Raja Sekhara Reddy
1949 -2009

# జోహార్ వైయస్ఆర్

A tearful tribute to our late great leader Dr. YSR.
Our beloved Former Chief Minister

బిషప్ డా॥ యేలూరి ఆశీర్వాదం, M.A., B.Ed., D.D.
Christian Marriage Licensee(RT No.:453/08)
సీతారాంపురం -534 280



*మన ప్రియతమ దివంగత నేత డా॥ యెదుగూరి సందింటి రాజశేఖరరెడ్డి ద్వితీయ వర్థంతి సందర్భాన ఆంధ్రుల అభిమాన ఆత్మీయ నేతకు అశ్రు నివాళి, శ్రద్ధాంజలి, బాష్పాంజలి, కవితా సుమాంజలి...*

ప్రతి నోట ఆయన మాట
ప్రతి పేటలో, ప్రతి కూడలిలో ఆయన ప్రతిమ
ప్రతి ఇంట ఆయన పటం
ఎందరో సీయం లు పాలించినా
ఎవరినైన ఇలా ఎంచెనా?

ఆయన తాడిత పీడిత బడుగు బలహీనుల ఆశాజ్యోతి
అందరి అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన-ఆయన ఖ్యాతి
చెరిగిపోనిది మరువలేనిది మరపురానిది

ఆయన పేదల పాలిటి పెన్నిధి
ఆయన రైతుల బాంధవుడు
అందరి ఆపద్బాంధవుడు
అందరి గెండెల్లో నిండినవాడు
పంచె కట్టిన పదహారణాల తెలుగు బిడ్డ
ఆంధ్రుల ముద్దు బిడ్డ - అందునా దేవుని ప్రియబిడ్డ
అతడే అందరిలో దొడ్డ

వరాల దాత, పథకాల ప్రదాత
జలయజ్ఞ విధాత, జనహృదయ నేత
ఆరోగ్యశ్రీ సృష్టికర్త అన్నార్తుల ఆకలి తీర్చిన దాత
పింఛనులిచ్చిన పితామహుడు

అతడొక వ్యక్తి కాదు శక్తి, ప్రజాశక్తి
ఆయనొకప్పుడు అన్యుడు
తదుపరి ప్రభువును నమ్మిన ధన్యుడు
యేసుక్రీస్తు దృష్టిలో ఘనుడు
యోర్దాను నదిలో స్నానం(బాప్తీస్మం) పొందిన భక్తుడు
అందరికీ అన్న రాజన్న
అందరికన్న ఆయన మిన్న
అందరికీ ఆయనపై మక్కువ ఎక్కువ
ఆయనను గూర్చి నేనెంత వ్రాసినా అది తక్కువే

రాష్ట్ర ప్రగతి సారధి-వారధి
ఆయన అతిరథ-మహారథి
మాట తప్పనివాడు
మడిమ తిప్పనివాడు
చిరునవ్వుల మోమువాడు
మనకిక లేడు-ఇక రాడు

ఇటీవల రాతలు కడు అమానుషం
జగన్‌పై దాడులు విచారకరం
ప్రజాభీష్టం మేర-భవిష్యత్ ఆనందకరం
ప్రార్థిద్దాం అందరం
సహకరించుదాం మనమందరం

# మత విధ్వంసం వ్యతిరేక బిల్లు

*(మొదటి పేజీ తరువాయి)* ఎన్ఏసి చే క్లియరెన్స్ పొందిన ఈ బిల్లు దేశంలో అంతర్గత మత కల్లోలం సంభవించినప్పుడు నేరుగా కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకుని దాని తీవ్రత, పరిస్థితులను బట్టి ఆయా రాష్ట్రాలలో శాంతి భద్రతలు కాపాడేందుకు తగిన చర్యలు చేపట్టే వీలు కల్పించింది.

ఆర్టికిల్ 355 ప్రకారం దేశం వెలుపల నుండి వచ్చిపడే ఉద్రిక్తతలు మరియు అంతర్గతంగా ఏర్పడే కల్లోలాల నుండి ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి అందించి శాంతి భద్రతలు, దేశ సమగ్రత కాపాడవలసిన బాధ్యత కేంద్రం ప్రభుత్వంపై ఉంది.

ఎంతో చక్కగా రూపొందించబడిన రాజ్యాంగాన్ని అనుసరించి తయారు చేయబడి ప్రవేశపెట్టబడిన ఈ మత కల్లోలాల వ్యతిరేక బిల్లులో ప్రాముఖ్యంగా పదేపదే ఏమి చెప్పబడిందంటే శాంతి భద్రతలను కాపాడి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. అయినప్పటికీ వాటిని కాపాడటంలో అవి అనేక సార్లు విఫలమైపోతున్నాయి. అవి విఫలం చెందాక కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని అనుమతిస్తున్నాయి. అలా కాకుండా గోద్రా అల్లర్ల వంటి వాటిని దృష్టిలో పెట్టుకుని ఈ బిల్లును రూపొందించబడింది. గతంలో ఎంతో మితంగా ఉపయోగించే ఈ 355 ఆర్టికిల్‌లో నుండి కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే విధంగా ఎన్ఏసి మార్గాన్ని కనుగొంది.

అంతే కాకుండా శక్తివంతమైన జాతీయ, రాష్ట్ర స్థాయి అధికారాలను కల్పిస్తూ ఈ శాసనం అమలయ్యేలా ఈ యంత్రాగం పర్యవేక్షించేలా ఈ బిల్లులో ఏర్పాట్లున్నాయి. ఏడుగురు సభ్యులుండే జాతీయస్థాయి అధికార బృందంలో నలుగురు సభ్యులు మైనారిటీ వర్గాలకు చెందినవారుగాను, సగం మంది మహిళా సభ్యులుంటారు.

అంతమాత్రమే కాకుండా జాతీయ, రాష్ట్ర యంత్రాగం సుమోటో చర్యలు చేపట్టి మత కల్లోలాలను రూపుమాపేందుకు ప్రత్యేక అధికారాలను కూడా ఈ బిల్లు కలుగజేసింది. ఎక్కడైతే మత సంబంధమైన ఉద్రిక్తతలున్నాయో, ఎక్కడ తమ హింస జరిగిందో అక్కడ దర్యాప్తు చేపట్టడానికి, ఆధారాలను సేకరించడానికి, సోదాలు మరియు జప్తులు చేయడానికి, అదే విధంగా ప్రభుత్వ అధికారుల చర్యలను ఎప్పటి కప్పుడు కనిపెట్టడానికి, వారి నియామకాలు లేదా బదిలీలు మొదలగు అధికారాలు కూడా ఈ జాతీయ యంత్రాగం కలిగి ఉంటుంది.

మత కల్లోలాల్లో ఎవరైనా ప్రభుత్వ అధికారి పోషించిన పాత్రపై ఒకసారి తన దర్యాప్తును పూర్తి చేసిన తరువాత అతన్ని విచారించవలసినదిగా హైకోర్టుకుగాని, సుప్రీం కోర్టుకు గాని సిఫారసుచేస్తుంది. ఈ యంత్రాంగం నుండి ఫిర్యాదు అందుకున్న నెల రోజుల్లోగా ప్రభుత్వం స్పందిచి తీరాలి.

ఈ బిల్లు ప్రకారం జిల్లా కలెక్టర్లు, పోలీసు కమీషనర్లు అదే విధంగా కేంద్ర, రాష్ట్ర హోంశాఖ ఈ మత కల్లోలాలకు సంబంధించి తమ తమ సలహాలను, సూచనలను ఈ ప్రత్యేక యంత్రాంగంతో పంచుకోవలసి ఉంటుంది.

మత కల్లోలాల సమయంలో సాయుధ దళాల వినియోగం విషయంలో ఈ ప్రత్యేక యంత్రాంగం కేంద్ర ప్రభుత్వంతో మాత్రమే సంప్రదింపులు జరిపి, తీసుకోవలసిన చర్యలను సూచించవలసి ఉంటుంది. తీసుకున్న చర్యలపై మూడు నెలల్లోగా తీసుకున్న చర్యలపై నివేదికను పొందవచ్చును.

ఇలా కట్టుదిట్టంగా రూపొందించబడిన ఈ మత కల్లోలాల వ్యతిరేక బిల్లును కొన్ని హిందూ మతోన్మాద సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇది మైనారిటీలను ప్రసన్నం చేసుకొని,హిందువులను అణచివేయడానికి వేసిన ఎత్తుగడగా వారు అభివర్ణిస్తున్నారు. అంతమాత్రమే కాకుండా ఐపీసీ, సిఆర్పీసీ, టాడా వంటి ఇప్పటికే ఉన్న చట్టాలు దేశంలో సమగ్రతను, శాంతి భద్రతలను కాపాడటానికి సరిపోతాయని ఇక ప్రత్యేకంగా ఈ బిల్లు అవసరం లేదని వారు వాదిస్తున్నారు. మైనారిటీలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని వారు దుయ్యబడుతున్నారు. దేశ వ్యాప్తంగా అనేక చోట్ల నిరసన ప్రదర్శనలకు దిగుతున్నారు.

ఒరిస్సా, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలలో మైనారిటీలను దారుణంగా హింసిస్తూ మతోన్మాదంతో ఊగిపోతున్న వారికి ఈ బిల్లు వెన్నులో ఒణుకు పుట్టిస్తోంది. అందుకే ఇక వారి ఉన్మాదం సాగదన్న భయంతో ఈ బిల్లును వ్యతిరేకించడానికి మతోన్మాద సంస్థలన్నిటినీ ఈ బిల్లును వ్యతిరేకించేలా మతతత్వ పార్టీలు ఎగదోస్తున్నాయి.

ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదించబడి అమలయ్యేలా ప్రతి క్రైస్తవుడు ప్రార్థించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# యమహా కీబోర్డు కొత్త వెర్షన్ ప్రదర్శన

రత్నం ఫ్రాన్సిస్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', విజయవాడ

*(12వ పేజీ ఫోటో వార్త)*

**విజయవాడ**(కృష్ణా జిల్లా) : యమహా డిటిఎక్స్ మల్టీ ప్యాడ్ కీబోర్డు డిమానిస్ట్రేషన్ జూలై 30వ తేదిన స్థానిక ఐలాపురం హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా తాళ్ మ్యూజిక్ ప్యాలెస్ అధినేతలు షేక్ సలీమ్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి నగరంలో సంగీత పరికరాలు విక్రయిస్తున్నామన్నారు. యమహా కంపెనీ నూతన ఉత్పత్తులను ఢిల్లీ నుండి వచ్చిన మ్యుజీషియన్ ఈ నూతన పరికరాలు పనిచేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా చుట్టుప్రక్కల జిల్లాల నుండి సంగీత కళాకారులు షేక్ జానీ, ఖాదర్ వల్లీ, జాజ్ డ్రమ్మర్ ఎలీషా, ప్యాడ్ ప్లేయర్ లంకా రత్నాకర్, ప్యాడ్ నానీ, నిడదవోలు నుండి ప్యాడ్ ప్లేయర్ గణేష్, తబలా ప్లేయర్ సుందర్రావు తదితర స్థానిక క్రైస్తవ కళాకారులతోబాటు కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల నుండి కళాకారులు పాల్గొని తన ఊహకు మించి మహా ఘనంగా కార్యక్రమం జరగడంతో 'తాళ్' అధినేత సలీమ్ షేక్ తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. దాదాపు 200 మంది కళాకారులు హాజరయ్యారు.

'క్రైస్తవ సమాజం'లో మీ అడ్వటైజ్‌మెంట్స్ కొరకు సంప్రదించండి
9963069484, 9959083054

# భౌతిక ఆలయాల్లో ఆత్మీయ ఆలయాలు కట్టబడాలి

### హోప్ మినిస్ట్రీస్ ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా రెవ. రాఘువారావు

**గోకవరం** (తూ॥గో॥జిల్లా) : హోప్ మినిస్ట్రీస్ (హెచ్ఎమ్) ఆలయ ప్రతిష్ఠత మహోత్సవములు ఘనంగా జరిగాయి. జూలై 27,28 తేదీలలో స్థానిక మండలం పెంటపల్లి గ్రామంలో హెచ్ఎమ్ సెక్రటరీ పాస్టర్ సంతోష్



కుమార్ నిర్వహించిన ఈ సభలకు వాక్యోపదేశకులుగా రెవ.కె. జాకోబ్, క్రీస్తు కల్వరి ప్రేమ సువార్త సహవాసం వ్యవస్థాపక అధ్యక్షులు రెవ. వై.రాఘువారావు (విశాఖపట్నం),పాల్గొని దివ్యమైన వర్తమానాలందించారు. 27 రాత్రి సంపూర్ణరాత్రి ప్రార్థన, 28న ఉదయం రెవ. వై.రాఘువారావు ప్రేయర్ హాల్ ప్రతిష్ఠిత కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికమైన ఈ ఆలయంలోనికి ఎన్నో ఆత్మీయ ఆలయాలు రావాలని, ఈ ఆలయములోనికి ప్రజలు వచ్చి నప్పుడు దేవుడు వారి హృదయమనే ఆలయంలోనికి వస్తారన్నారు. మధ్యాహ్నం జరిగిన యూత్ రిట్రీట్‌లో యెఫ్తాను గూర్చి రెవ. జాకోబ్ మాట్లాడుతూ ఈ అంత్యదినాలలో యవనస్తులు 'కమిట్‌మెంట్' మరియు 'కామన్‌సెన్స్'తో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సామ్యూల్, పాస్టర్ విజయచందర్, సిస్టర్ ఫిలోమెన్, పాస్టర్ చిన్నిబాబు, పాస్టర్ సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.





రెవ. **యతిరాజం సూరిసామ్యేల్**
మరియు కుటుంబ సభ్యులు
'సిటీ ఆన్ ద హిల్ మినిస్ట్రీస్', నర్సాపురం

బ్రదర్ **సిహెచ్ అశోక్,** అడ్వకేట్
శ్రీమతి **స్వర్ణ అశోక్**
నర్సాపురం

**ఎస్. కడలయ్య**
డిప్యూటి కలెక్టర్ (రిటైర్డ్),
గాంధీనగర్-2, నర్సాపురం

ఆచార్య **ఆర్. ప్రేమానంద్**
ప్రిన్సిపల్ (రిటైర్డ్) : డిఎన్ఆర్ ప్రభుత్వ
బాలికల కళాశాల, పాలకొల్లు

**ఎస్. పెర్సిపాల్**
సెక్రటరీ & కరెస్పాండెంట్,
జె. సికిలి స్కూల్ & కాలేజ్, నర్సాపురం

రెవ. **డి.ఎస్. రాజా**
ఆంధ్రా క్రిస్టియన్ చర్చ్
అంధేరి, ముంబయి

బ్రదర్ **జి. జయబాబు**
అడ్వైజర్, జిడియం బేత్వగే చర్చ్
జిన్నూరు

**నల్లిమిల్లి జోసెఫ్,**
అడ్వకేట్ & ఎక్స్ కౌన్సిలర్
గాంధీనగర్-1, నర్సాపురం

**డా॥ జి. సుగుణరావు**
ఫౌండర్&ఛైర్మన్: 'గుడ్ న్యూస్ సోషల్
ఆర్గనైజేషన్' లక్ష్మణేశ్వరం, నర్సాపురం

**అడిదెల శరత్,** M.B.A.,
యూత్ కాంగ్రెస్ లీడర్,
స్టేషన్‌పేట, నర్సాపురం

**కె. కరుణాకర్** (బావ)
శ్రీమతి **కె. రేచల్ కరుణాకర్** (అక్క)
దిగమర్రు

**యం.క్రిస్టి పీటర్**
శ్రీమతి **యం. దీనా**
పిల్లలు : జోయల్ & జోయ్‌సీ

**ఐ. జాన్ కెనడీ**
అడ్వకేట్
కొప్పర్రు, నర్సాపురం

**ఆబోతు సంసోను,** సంఘపెద్ద
శ్రీమతి **ఆబోతు సంతోషమ్మ**
గ్రేస్ నగర్, నర్సాపురం

**వై. జాన్ కుమార్**
శ్రీమతి **వై. నళిని జాన్ కుమార్**
న్యూ లైఫ్ మినిస్ట్రీస్, స్టేషన్‌పేట, నర్సాపురం

**టి. మేరీమిల్డ్రెడ్**
**టి. ప్రేమ్ & రేణుక**
**టి. ప్రవీణ్**

**బీర వెంకట్రావు,** సంఘపెద్ద
శ్రీమతి **బీర మార్తమ్మ**
గ్రేస్ నగర్, నర్సాపురం

శ్రీమతి **కొణిదెల బేబి ఉమ,** సంఘపెద్ద
W/o. **కొణిదెల నిరీక్షణరావు**
రైల్వే క్వార్టర్స్, నర్సాపురం

రెవ. **ఈద జాషువా,** M.Com., M.A., B.Th.,
శ్రీమతి **ఎలిజబెత్ జాషువా,** B.Th.,
ఎబండెంట్ లైఫ్ మినిస్ట్రీస్, నర్సాపురం

పాస్టర్ **జఫన్యా శాస్త్రి**
విశాఖపట్నం

**రావి నాగేశ్వరరావు,** సంఘపెద్ద
శ్రీమతి **రావి ఎస్తేరు**
గ్రేస్ నగర్, నర్సాపురం

శ్రీమతి **ఎలుమర్తి రత్నమ్మ,** సంఘపెద్ద
W/o. **ఎలుమర్తి జాన్‌బాబు**
గ్రేస్ నగర్, నర్సాపురం

**ఎస్. మణిరత్నరాజ్,** B.Sc., M.A.,
శ్రీమతి **విజయ రూత్,** M.A.,
రూత్ ఒకేషనల్ జూనియర్ కాలేజి
స్టేషన్‌పేట, నర్సాపురం

పాస్టర్ **ఎదరుమొండి మోజెస్**
కోదాడ

శ్రీమతి **రేపూడి కమలమ్మ,** సంఘపెద్ద
W/o. **రేపూడి ఏసు**
రైల్వే క్వార్టర్స్, నర్సాపురం

శ్రీమతి **సమ్మెటపోగు కుమారి** సంఘపెద్ద
W/o. **సమ్మెటపోగు ఐజయ**
గ్రేస్ నగర్, నర్సాపురం

బ్రదర్ **యం. జాన్‌సన్,** B.Th.,
శ్రీమతి **యం. పుష్పలత**
ఎల్డర్, జిడియం చర్చ్, పాలకొల్లు

పాస్టర్ **వి. బెన్నీ పాల్,** B.Com., B.Th.,
'ది పవర్ ఆఫ్ లివింగ్ గాడ్ మినిస్ట్రీస్
ఇంటర్నేషనల్', అబుదాబి
Working as a Gods servent in W.G.Dt.

**ముప్పాతిక ఫిలిప్,** సంఘపెద్ద
శ్రీమతి **ముప్పాతిక మేరి ఫిలిప్**
స్టేషన్‌పేట, నర్సాపురం

శ్రీమతి **బళ్ళ సుజ్ఞానమ్మ,** సంఘపెద్ద
W/o. **బళ్ళ డేవిడ్**
స్టేషన్‌పేట, నర్సాపురం

**హోలీ ఫెయిత్ చర్చ్ సేవకులు :**

పాస్టర్ **సామ్యేల్**
అంబాల చెర్వుగట్టు, కాజ

పాస్టర్ **విశ్వ శాంతి**
నెల్లూరు

పాస్టర్ **జాన్ సుదర్శనం**
మల్లవరం లంక

పాస్టర్ **ఆదాము**
గొల్లవాని తిప్ప

పాస్టర్ **యెహోషువా**
కైకలూరు

పాస్టర్ **జాన్ మోజెస్**
చల్లపల్లి, కృష్ణా జిల్లా

పాస్టర్ **సామ్యేల్,**
రామచంద్రపురం

# స్వాతంత్ర్య దినోత్సవం నాడు దీవెనకరంగా జరిగిన యూత్ రిట్రీట్

*రత్నం ఫ్రాన్సిస్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', విజయవాడ*

*(12వ పేజీ 2,3 ఫోటోల వార్త)*

**విజయవాడ** (కృష్ణా జిల్లా) : స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఆగష్టు 15 సోమవారం విజయవాడ రైల్వే ఇన్స్టిట్యూట్ హాలులో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గం॥ల వరకు 36వ హెబ్రోన్ యూత్ రిట్రీట్ ఎంతో ఘనంగా జరిగింది. ఖమ్మం, వరంగల్, గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాల నుండి మరియు విజయవాడ పరిసర ప్రాంతాలు పెనుగంచిప్రోలు, వెలగలేరు, భవానీపురం, పాయకాపురం, పటమట, ప్రైజర్‌పేటల నుండి మరియు స్థానిక ఫ్లోరెన్స్ నైటింగేల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్, విమ్స్ నర్సింగ్ కాలేజీ యౌవనస్తులతో ఇసుకేస్తే రాలనంతగా ప్రాంగణంతోబాటు పైన బాల్కనీ కూడా నిండిపోయింది. ఎఐసిసి ప్రెసిడెంట్ మరియు సీనియర్ పాస్టర్ యం.డబ్ల్యు జోబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జాతీయ జండా ఆవిష్కరణతో ప్రారంభమైంది. ఎఐసిసి పొలిటికల్ లీడర్ మరియు ఎపిసిసి సెక్రటరీ మెరిపో ప్రసాద్, కునుకు రవిశంకర్, బాలనర్సయ్యలు జండా జాతీయ పతాకావిష్కరణ చేశారు. అంతా జనగణమన గీతాన్ని ఆలపించి, జండా వందనం చేశారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో 'టైమ్ లేదు' అనే అంశం మీద బ్రదర్ రెవ. శ్యాం జే వేదాల (నర్సాపురం) చేసిన ప్రసంగం కడుపుబ్బ నవ్విస్తూనే అందులోని మర్మాలు ఆలోచింపజేసేవిగా ఉన్నాయని ప్రతి ఒక్కరూ చర్చించుకున్నారు. ఆయన హుషారైన ఆత్మీయ గీతాలు పాడుతుంటే హాలంతా చప్పట్లతో మార్మోగింది.

మధ్యాహ్నం అందరికీ తృప్తికరమైన భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో పలు ఆసక్తికర అంశాలు చోటుచేసుకున్నాయి. విజయవాడలో 'చిన్ని' అనే పేరుతో వ్యాపారంలో నష్టపోయి, 5 వేల రూపాయిలు చేతపట్టుకొని, హైదరాబాద్ వెళ్ళి తన అసలు పేరు 'ఇమ్మానుయేలు'తో వ్యాపారం చేసి దేవుని కృపతో కోటీశ్వరుని స్థాయికి ఎదిగానని డి. ఇమ్మానుయేలు తన సాక్ష్యం చెప్పారు. విజయవాడ మున్సిపల్ కమీషనర్ జి.రవిబాబు సతీమణి శ్రీమతి రవిబాబు, 'విమ్స్' చైర్మన్ టి.అర్జునరావు ముఖ్య అతిధులుగా విచ్చేసారు. డా॥ ఇమ్మానుయేలు(ఉయ్యూరు) రెండవ వర్తమానమందించారు. బైబిల్‌లోని బంగారు వాక్యాలు కంఠతగా చెప్పినవారికి బంగారు ఉంగరాలు, ప్రతిష్ఠాత్మకమైన సంఘపరమైన బైబిల్ క్విజ్‌లో గెలుపొందిన 'షాలేము గాస్పెల్ చర్చ్'(భవానీపురం, విజయవాడ) వార్కి వాచీలు, షీల్డులు శ్రీమతి యం. కస్తూరిజోబ్, కుమారి యం. కెరమ్ హోప్పన్ జోబ్ మరియు డా॥ ఇమ్మానుయేల్, సీనియర్ పాస్టర్ యం.డబ్ల్యు జోబ్‌ల చేతులమీదుగా బహూకరించారు. పాస్టర్ యం.యేసురత్నం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# క్రీస్తు ప్రాణత్యాగ ఫలితమైన నిజ స్వాతంత్ర్యాన్ని అందరూ పొందుకోవాలి

## కర్మెల్ చర్చ్ ఆధ్వర్యంలో నర్సాపురం నడిబొడ్డున జరిగిన స్వాతంత్ర్యోత్సవంలో వక్తలు

**నర్సాపురం**(ప॥గో॥జిల్లా) : హద్దులు లేని ప్రేమతో మానవాళిని ప్రేమించిన క్రీస్తు, వారిని పాప దాస్యం నుండి విముక్తుల్ని చేయడానికి తన పవిత్ర ప్రాణాన్నే సిలువలో ఫణంగా పెట్టాడని, ఆయన సిలువలో చిందించిన తన పవిత్ర రక్తం మానవాళికి పాప విముక్తిని ప్రసాదించి పెట్టిందని, మన దేశానికి స్వాతంత్ర్య సిద్ధింపజేయడానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేసి మనకు స్వాతంత్ర్యాన్ని సంపాదించిపెట్టారని, మనము పాపమనే దాసత్వం క్రింద మగ్గుతూ భయంకరమైన శిక్షకు పాత్రులగా ఉన్నప్పుడు ఆ శిక్ష నుండి మనలను తప్పించుట కొరకు మనలను అమితంగా ప్రేమించిన క్రీస్తు ప్రభువు మన కొరకు తన ప్రాణాన్ని సిలువలో త్యాగం చేసి, తాను కార్చిన విలువైన, పవిత్రమైన రక్తం ద్వారా మనకు పాపవిమోచన కలిగించారని, మనం పొందవలసిన శిక్షను కూడా ఆయన తనమీద వేసుకొని మనలను శిక్ష నుండి తప్పించారన్నారు. ఆయన అనుగ్రహించే ఆ విమోచనను ప్రతి భారతీయుడు పొందుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆగష్టు 15వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు నర్సాపురం స్టీమర్‌రోడ్డులో గల పాత పోస్టాఫీసు సెంటర్‌లో కర్మేలు ప్రార్ధనా మందిరం మరియు విజన్ ఒకేషనల్ కాలేజీ కరెస్పాండెంట్ బ్రదర్ యం.బెంజమిన్ బాబ్జీ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్యం దినోత్సవ సువార్త సభలో వక్తలు అనేకులు ప్రసంగించారు.

ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన జీవీవీ సుబ్బారావు(లెక్చరర్, పోడూరు), మదర్ థెరిసా ఒకేషనల్ కాలేజీ సెక్రటరీ& కరెస్పాండెంట్ యం.మోజెస్, బెరాకా ఒకేషనల్ కాలేజీ సెక్రటరీ& కరెస్పాండెంట్ లయన్ దాసరి దేవరాజు, 'క్రైస్తవ సమాజం' పత్రిక ఎడిటర్ వీఎస్ సుధాకర్, 'గుడ్ న్యూస్' సంస్థ అధ్యక్షులు డా॥ గోగులమండ సుగుణరావు శుభాకాంక్ష లందించారు. సహో॥ ఎన్.విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్ తన రక్షణ సాక్ష్యాన్ని వినిపించారు. కార్యక్రమం ముగింపులో డా॥ పీడీ సుందర్రావు రూపొందించిన విప్లవాత్మక శాంతి ప్రబోధ దృశ్య గీతాన్ని తెరపై ప్రదర్శించారు. సహో॥ యంసీబీ బాబ్జి ప్రార్ధనాశీర్వాదాలతో కార్యక్రమం ముగిసింది. సుమారు దశాబ్దకాలంగా సహో॥ బాబ్జీ ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవం రోజు సాయంత్రం ఇదే ప్రాంతంలో ఇలా ప్రత్యేక సభను ఏర్పరచి నర్సాపురం ప్రజలకు సువార్త ప్రకటిస్తున్నారు. జరుగుచున్న పరిచర్య కొరకు ప్రార్థిద్దాం.


**WANTED**

**Committed Christian Nurses, Pharmacist and Lab Technician**
(English speaking preferable)
Walk in Interview : 5th, 6th, 7th of September 2011
Place : Hospital Premises
Attend with original certificates
Time : 9 am to 5 pm

**SUBBAMMA CHRISTIAN HOSPITAL**
Mori Podu (Post)- 533 250, East Godavari, A.P
Call on: 08862-227592,227593/9010745440

Committed Christian Teachers for Mission School
**LKG, Hindi Pundit, PET and Social Studies (Higher** Class)
Qualification : B.Ed/Experienced PG/Degree/respective diploma's for the post and fluency in English

**RIVERSIDE SCHOOL**
(English Medium)
Mori Podu (Post)- 533 250, East Godavari, A.P
Call on: 9010745440/ 9704809268


# స్వాతంత్ర్య దినోత్సవ వేళ రైలు బండిలో సువార్త యాత్ర

## 16వేల సువార్త కరపత్రాలు పంపిణీ

## రైలు ఆగిన ప్రతి ఊరి కొరకు ప్రత్యేక ప్రార్థనలు

**విజయవాడ**(కృష్ణా జిల్లా) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రైలుబండిలో సువార్త ప్రకటించే కార్యక్రమం ఒకటి దిగ్విజయంగా జరిగింది. విగ్రహారాధన కుటుంబం నుండి సజీవుడైన దేవుని తెలుసుకున్న బ్రదర్ రమేష్ బాబు (విజయవాడ) ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతోబాటు ఈ రైలు సువార్త యాత్రలో సుమారు 40 మంది పాల్గొన్నట్లు ఆయన 'క్రైస్తవ సమాజం'కు తెలిపారు. ఆగష్టు 15వ తేదీ సోమవారం ఉదయం 5 గంటలకు విజయవాడ రైల్వేస్టేషన్లో బయలుదేరే విజయవాడ-గూడూరు ప్యాసింజర్ రైల్లో బయటుదేరిన ఈ బృందం రైల్లో సువార్త కరపత్రికలు పంచుకుంటూ రైలు ఆగిన ప్రతి స్టేషన్‌లోను ఆ ఊరి పేరు ఎత్తి ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు ఆయన తెలిపారు. చివరిగా మధ్యాహ్నం 2 గంటలకు గూడూరు చేరుకున్న బృందం మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఆరున్నర గంటల వరకు గూడూరులో విగ్రహారాధన ఎక్కువగా ఉండే ప్రాంతాలలో తిరిగి సువార్త ప్రకటించినట్లు రమేష్ తెలిపారు. రైలుబండిలో సుమారు 12వేలు, గూడూరు దండయాత్రలో 6వేలు వెరసి 18 వేల సువార్త కరపత్రికలు ఈ ప్రత్యేక సువార్త యాత్రలో పంచిపెట్టినట్లు ఆయన తెలిపారు. గూడూరులో ఎక్కువగా విగ్రహారాధన ఉండే ప్రాంతాల్లో అక్కడక్కడా వ్యతిరేకతలు ఎదురయ్యాయని అంతకు మించి అవాంఛనీయ సంఘటనటు ఏవీ జరగలేదని, మొత్తంమీద సువార్త యాత్ర సుఖాంతమయ్యిందన్నారు.

గతంలో విజయవాడ-రాజమండ్రి వైపు కూడా ఈ విధమైన సువార్త యాత్రను చేపట్టినట్లు తెలిపారు. సత్తుపల్లి, రాజమండ్రి, న్యూజివీడు తదితర ప్రాంతాలలో సువార్త దండయాత్రలు చేపట్టి అనేకులకు సువార్త ప్రకటించడం జరిగిందన్నారు. తాను ఎరిగిన సజీవుడును, రక్షకుడునైన దేవుని నా వంటి అనేకులకు పరిచయం చేయడమే నా లక్ష్యమని, సువార్త ప్రకటించి తద్వారా రక్షకుడైన యేసును తెలుసుకున్న వారిని స్థానిక సంఘాలకు నడిపించడమే తన ధ్యేయమని, తనకు స్వంత సంఘమేమీ లేదన్నారు రమేష్ బాబు. ఎక్కువగా తాను గవర్నమెంట్ ఆసుపత్రులను, జైళ్ళను దర్శించి ఆపదలో ఉన్న వారికి సువర్తమానాన్ని అందజేస్తుంటానని తెలిపారు. రమేష్ బాబు ద్వారా జరుగుచున్న సువార్త పరిచర్య ఫలింపు కొరకు ప్రార్థన చేద్దాం.


**మీరు పత్రిక సం॥ చందా రెన్యువల్ చేసారా?**

మీరు మీ 'క్రైస్తవ సమాజం' పత్రిక సంవత్సర చందా రెన్యువల్ చెల్లించారా?
లేకపోతే వెంటనే చెల్లించి పత్రిక ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా సహకరించండి.
మీరు చెల్లించే చందాతో మాత్రమే పత్రిక నడిపించబడుతోందని మరువకండి.
సంవత్సర చందా కేవలం రూ.150/- మాత్రమే
అడ్రస్ : 'క్రైస్తవ సమాజం', 11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం-534 275
సెల్ : 99630 69484

ఏ విద్యార్హత లేకపోయిన C.Th. తో ప్రారంభించి D.D. వరకు చేయవచ్చును.

**ది హెబ్రోన్ ఓపెన్ యూనివర్సిటీ**
**THE HEBRON OPEN UNIVERSITY**
(Christian Research and Training Courses)
Govt. Regd. No. 138/06, (Autonomous) India and International USA
**C.Th., B.Th., B.D., M.Div., M.Th., D.D., & Ph.D.,**

ఇంటివద్దనే వుండి ఎవరి పనులు వారు చేసుకుంటూ పోస్ట్ ద్వారా చేయుటకు పైన వివరించిన (కరస్పాండెన్స్ కోర్సులు) కలవు. ఏ బేధంము లేకుండ వారి వారి అర్హతను బట్టి ప్రతి ఒక్కరు తక్కువ ఫీజులతో చేయుటకు అనుకూలమైన బైబిల్ కోర్సులు మరియు మేరేజి లైసెన్స్ అప్లై చేయుటకు కావలసిన అర్హతకు మరియు "ఆర్డినేషన్ సర్టిఫికెట్" కావలసినవారు రూ.100/- లు యం.ఓ. చేసి అప్లికేషన్ ఫారం మరియు వివరములు పొందగలరు.

**127 దేశాలలో గుర్తింపు కలిగిన యూనివర్సిటీ నుండి ఎఫిలియేషన్ కలిగివున్నది.**

వివరములకు : ప్రిన్సిపల్ / కరెస్పాండెంట్, బ్రదర్. **యం.డబ్ల్యు. జోబ్,** B.A., B.D.,
డోర్ నెం.: 17-6-8/1, ఖాదర్ వీధి, పూర్ణానందంపేట, **విజయవాడ-520 003**
**ఫోన్ : 0866-2576167, సెల్ : 9848150167**


# 'నూతన ఇండియా దేవుని సంఘం'లో చేరే పాస్టర్లకు చేయూత

## 'మంచి కాపరి మినిస్ట్రీస్' నెలవారి సమావేశంలో సంఘ స్థానిక ప్రతినిధి సాల్మన్‌రాజు

**విజయవాడ**(కృష్ణా జిల్లా) : మంచి కాపరి మినిస్ట్రీస్ నెలవారి సమావేశం జూలై 28వ తేది గురువారం సాయంత్రం 4:30 నుండి 7 గంటల వరకు విజయవాడ సున్నంబట్టీల సెంటర్, ఆంధ్రాబ్యాంక్ ప్రక్కన పాస్టర్ చేబ్రోలు ఆదాం తన 'మంచి కాపరి మినిస్ట్రీస్' తరపున ఎప్పటిలాగే నెలలో చివరి గురువారం సేవకుల సదస్సు నిర్వహించగా రెవ.డి జయరావు ప్రార్థన చేయగా రత్నం ఫ్రాన్సిస్ ఆత్మీయ గీతాలు పాడి దేవుని మహిమపరిచారు. అనంతరం పాస్టర్ ఈద్పుగంటి సాల్మన్ రాజు 2 సమూ. 5:10 వచనాన్ని ఉదహరిస్తూ క్లుప్తంగా ప్రసంగించారు. రెండవ ప్రసంగాన్ని పాస్టర్ ఆదాం కొనసాగించారు. హాజరైన 20 మంది సేవకులలో పేటేటి సాల్మన్‌రాజు, డేవిడ్‌రాజు, పి. అబ్రహాం, మాకం ప్రభుదాసు, రావుల పురుషోత్తం, కె. రత్నకుమార్ తదితరులున్నారు.



**(కుడి నుండి) న్యూ ఇండియా చర్చ్ ఆఫ్ గాడ్ ప్రతినిధి పాస్టర్ ఈద్పుగంటి సాల్మన్‌రాజు పాస్టర్ చేబ్రోలు ఆదాం**

వృద్ధురాండ్రు(విడోస్) 20 మందికి పైగా పాల్గొనగా అందరికీ పాస్టర్ ఆదాము తేనీటి విందు ఏర్పాటు చేసి ఛార్జీల నిమిత్తం చిరు కానుకలందజేశారు. చివరిగా ముఖ్య ప్రసంగికునిగా తోట్లవల్లూరు నుండి వచ్చిన పాస్టర్ ఈద్పుగంటి సాల్మన్‌రాజు మాట్లాడుతూ 'న్యూ ఇండియా చర్చ్ ఆఫ్ గాడ్'కు ఢిల్లీ హెడ్డాఫీస్, బ్రాంచి హైదరాబాద్‌లో ఉందని, విజయవాడ పరిసర ప్రాంతాలకు తాను సంస్థ ప్రతినిధినని, ఇది పెంతెకోస్తు అనుభవ సంఘమని, ఇందులో మీ అందరినీ సభ్యులుగా చేర్పించి, ప్రతి నెల 600/- రూపాయిలు ఇప్పిస్తానని, చేరగోరేవారు ఫ్యామిలీ ఫోటో, వేదాంత విద్య సంవత్సరం తర్ఫీదు పొందినట్లు సర్టిఫికెట్ లేదా ఆర్డినేషన్ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీ జతపరచి తమ మందిర(అద్దె ఇల్లయినా పర్వాలేదు) గోడ మీద 'నూతన ఇండియా దేవుని సంఘం' పేరుగల బోర్డును రాయించుకోవాలని, ఆ బోర్డుని సంస్థ నుండి 'పెయింటర్' వచ్చి రాస్తాడన్నారు. ప॥గో॥జిల్లాలో ఒకాయన తన సంస్థలో చేరిన వారికి తప్పనిసరిగా 'భాషలు' మాట్లాడే వరం ఉంటే నెలకు రూ.500/- ఇచ్చి, వెంటనే దశమ భాగం మినహాయించుకొని రూ.450/- ఇస్తుంటాడని రత్నం ఫ్రాన్సిస్ గుర్తుచేయగా, భాషలు మాట్లాడ్డం దాన్దేముందిలే అన్నట్టు మాట దాటవేసాడు. వేరే 'సంస్థ' ద్వారా ఆర్థిక సాయం పొందేవారు ఇందులో చేరకూడదని పాస్టర్ సాల్మన్‌రాజు చెప్పినప్పటికీ-అలాంటివారే ముందుకు వచ్చి అప్లికేషన్ కోసం ఆరాట పడడం గమనార్హం. 600 చాలదు. కనీసం వెయ్యి రూపాయిలు ఇప్పించమని ఓ సేవకునిగోల.

**సవరణ** : గత సంచిక మొదటి పేజీలో 'మహా నాయకుని మేళ్ళు మరువలేనివి' శీర్షికన వెలువడిన వార్త ఉపశీర్షికలో పొరపాటు దొర్లిపోయింది. దానిని జూలై 8 డా॥ వై.ఎస్ రాజశేఖరరెడ్డి జయంతి అని చదువుకోవలసినదిగా కోరుతూ జరిగిన పొరపాటుకు చింతిస్తున్నాము.

# తరలిపోతున్న తరం

**(మొదటి పేజీ తరువాయి)** అవిశ్రాంత సేవలం దించి, తమ పరుగు కడముట్టించి మనకు తమ పాద ముద్రలను మాదిరిగా వదిలి తమ కొరకు దాచబడియున్న జీవ కిరీటాన్నందుకోడానికి మిస్ టిల్స్లీ...ఆచార్య ఆరార్కే... డా॥ సీహెచ్ దేవానందరావు...బొంతు ధనరాజు... ఇలా ఒకరి వెంబడి ఒకరు పరమ తండ్రి సన్నిధికి తరలిపోతూ... భూలోకంలో ఒక తరానికి ముంగిపు పలుకుతూ మరో తరానికి స్వాగం తెలుపుతూ సేవాపరమైన భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నో బాధ్యతలను, సవాళ్ళను మన భుజాల కెత్తారు. జీవితకాల ప్రయాణంలో తాము నెరవేర్చిన బాధ్యతలు, ఎదుర్కొన్న సవాళ్ళను ప్రార్థనలతో ప్రభువుపై ఆధారపడుట, సంయమనం పాటించుట, స్వార్థమును వీడుట, కఠోర శ్రమ, అచంచల విశ్వాసాలతో తాము ఎలా ఎదుర్కున్నారో తమ జీవితాలనే మాదిరిగా మలిచి,సవాలుగా మన ముందు నిలిపి ఒక్కొక్కరుగా వెళ్తున్నారు. ఒకరి వెంబడి ఒకరు వారలా తరలిపోతుంటే నేటి తరం కొంత అధైర్యపడుతున్నా క్రీస్తులో ధైర్యం తెచ్చుకుంటూ వారి అడుగుజాడల్లో క్రీస్తు మార్గంలో నడువడానికి అనుదినము తమ సిలువనెత్తుకోడానికి సిద్ధపడుతున్నవారూ లేకపోలేదు. ఇంతకూ నేటి తరం గత తరాల మాదిరిగా ప్రయాస పడగలదా? వారు కాపాడుకున్నట్టుగా సాక్ష్యం, విశ్వాసం కడదాకా కాపాడుకోగలదా అన్నవే మన ముందున్న బరువైన ప్రశ్నలు.

తమ ముందున్న అనేక శ్రమలను, సవాళ్ళను ఎదుర్కోవలసివచ్చిన హెబ్రీ సంఘంలోని అప్పటి తరాన్ని అపోస్తలుడు ఇలా బలపరిచాడు– 'ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘము వలె మనలను ఆవరించి యున్నందున మనముకూడ ప్రతి భారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము'(హెబ్రీ. 12:1). మనము కూడా ఇదే వాక్యంతో బలపడాలి మన ముందు తరం వారు మనకు విడిచి వెళ్ళిన సేవా బాధ్యతలను ఓపికగా మోస్తూ యేసువైపు చూస్తూ మన ముందున్న గురిని, గమ్యాన్ని చేరుకోవాలి.

## డా॥ దేవానందరావు జీవిత విశేషాలు

నిజ క్రైస్తవుడు, సువార్తికుడు, సంఘ సేవకుడు, రాష్ట్ర చరిత్రలో మంత్రి పదవిని అలంకరించిన తొలి క్రైస్తవుడు డా॥ సీహెచ్ దేవానందరావు (78) జూలై 13వ తేదీన ఈ భూలోక యాత్రను ముగించుకొని ప్రభువు సన్నిధికి చేరారు.

డా॥ దేవానందరావు 1932 ఆగష్టు 2వ తేదిన విజయవాడలో జన్మించారు. ఆరుగురు సంతానంలో ఈయనే జ్యేష్ఠుడు కావడంతో చిన్న వయస్సులోనే కుటుంబ భారాన్ని మోయాల్సివచ్చింది. వీరి తల్లిదండ్రులు బిషప్ పుష్పనాథం, శ్రీమతి మరియమ్మ ఆయనను చిన్ననాటి నుండి క్రైస్తవునిగానే పెంచారు. విద్యార్థి దశలో కూడా ఈయన ఎంతో మంచి నడవడి, ప్రవర్తన కలిగి ఉండేవారు. టీచర్ ట్రైనింగ్ పూర్తయిన తరువాత విజయవాడ సమీపంలోగల ఓగిరాల జిల్లాపరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేశారు. సువార్త పరిచర్య, సంఘసేవ పట్ల ఆయనకున్న దర్శనం, ఆసక్తి, ఆత్మ తీవ్రత సికింద్రాబాద్ కేంద్రంగా చేసుకొని సేవలందించే గొప్ప సేవకునిగా చేసాయి. అనేక దశాబ్దాల పాటు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలు, పల్లెలు పర్యటించి రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అలుపెరుగని సువార్తనందించారు. నిజ క్రైస్తవునిగా మానవత్వంతోను, కనికరంతోను క్రీస్తు మనసు కలిగి క్రైస్తవ సంఘానికి ఎన్నో సేవలందించారాయన.

1956లో ఆయన తన మిషనరీ పనిని ప్రారంభించిన తొలినాళ్ళలో గ్రామీణ, పల్లె ప్రాంతాల్లో క్రైస్తవులు పడే బాధలను అర్థంచేసుకుని వారికి సహాయ, సహకారాలందించమని కోరుతూ పశ్చిమ దేశాలలో ఉన్న క్రైస్తవ మిషనరీలకు సంబంధించిన పత్రికల్లో వ్యాసాలు రచించడం ప్రారంభించారు. మిషనరీలను ఆంధ్రప్రదేశ్‌కు రప్పించి పల్లెల్లో పేదలు పడే కష్టాలను వారే స్వయంగా తెలుసుకొని సహాయమందిస్తారన్న ఉద్దేశ్యంతో ఆయన వ్యాసాలు వ్రాసి పంపేవారు. అలా తాను చేసిన ప్రయత్నం ఫలించింది. తొలిసారిగా 1956లో డా॥ స్వార్ట్జ్ అనే ప్రఖ్యాత మిషనరీతో ఆయనకు పరిచయం ఏర్పడింది. ఆయన ఆహ్వానం మేరకు డా॥స్వార్ట్జ్ రాష్ట్రానికి విచ్చేసారు. సువార్త అందని ప్రతి మారుమూలకు సువార్త అందించబడాలన్న దర్శనంతో ఉన్న ఆయన రాక ఫలితంగా 'ఇండియన్ క్రిస్టియన్ క్రూసేడ్' సంస్థ ఆవిర్భవించడానికి కారణమయ్యింది. సేవలో డా॥ దేవానంద్ చూపిన పట్టుదల, కార్యదీక్ష, చురుకుదనం ఆయనను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాయి. 1969లో ఆయనను ఎమ్మెల్సీ గా రాష్ట్ర శాసన మండలిలో నిలువబెట్టడమే కాకుండా ఒక మంచి క్రైస్తవ నాయకునిగా గుర్తింపునిచ్చాయి. ఎమ్మెల్సీగా మంచి పేరు గడించిన ఆయనను 1971లో రాష్ట్ర మంత్రి వర్గంలో మంత్రిగా కూడా నిలువబెట్టాయి. ఆయనకు దేవుడు అనుగ్రహించిన ఆ స్థానాన్ని ఉపయోగించి క్రైస్తవ పరిచర్యను మరింత తీవ్రతరం చేసి రాష్ట్రంలోని అనేక మంది బీదలు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారు.

అమెరికాకు చెందిన ప్రముఖ మిషనరీ డా॥ రెయినర్ భారత దేశంలో అనేక మంది పాస్టర్లు, సువార్తికులతో సన్నిహితంగా కలిసి పనిచేసేవారు. ఆయనకున్న అనేక మంది స్నేహితులలో డా॥ దేవానంద్ కూడా ఒకరు. డా॥ రేయినర్‌ను కలిసిన సందర్భంలో డా॥ దేవానంద్ ఆయనకు తన స్వంత మిషన్‌ను ప్రారంభించుకోమని సలహా ఇస్తూ ఆ మిషన్‌కు 'సౌత్‌ఈస్ట్ ఏషియా మిషన్' (ఎస్ఇఎఎమ్) అనే పేరును కూడా ఆయన వద్ద ప్రతిపాదించగా ఆయన దానిని ప్రారంభించారు. డా॥ దేవానంద్ ఆ సంస్థకు నేషనల్ డైరెక్టర్ గా నియమితులయ్యారు.

డా॥ దేవానంద్ ప్రపంచంలోని అనేక దేశాలు పర్యటించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని డల్లాస్‌లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ క్రైస్ట్ ఫర్ నేషన్స్' సదస్సులో ఆసియా క్రైస్తవుల ప్రతినిధిగా ఆయన ఉపన్యసించారు. చంద్రమండలంపై ప్రపంచంలో మొట్టమొదట అడుగుపెట్టిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ కు శుభాకాంక్షలు తెలిపి, హ్యూస్టన్‌లోని నాసా అంతరిక్ష పరిశోధన సంస్థలో ప్రత్యేక అతిథిగా అడుగు పెట్టిన మొట్టమొదటి భారతీయుడు డా॥ దేవానందరావు.

హోమియోపతి వైద్యంలో ఆయన ఎం.డి., భారత్ హోమియో సిండికేట్ మధురైలో ఆయన పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమాకూడా పొందారు. దేవానందరావు క్రైస్తవ సంఘానికి, సమాజానికి అందించిన సేవలను గుర్తించి కాలిఫోర్నియాలోని 'వాల్డ్‌వైడ్ మిషన్' అనే సంస్థ 1963లో ఆయనకు 'డాక్టర్ ఆఫ్ డివినిటీ' ఇచ్చి గౌరవించింది. 1956లో ఆయన వివాహం చేసుకొని తన సహధర్మచారిణితో సహా సమాజ సేవకు అంకితమయ్యారు.

**కొన్ని ప్రముఖ ఘట్టాలు :**

1978లో సంభవించిన సునామీ సృషించిన వినాశనం సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాత సువార్తికుడు డా॥ బిల్లీగ్రాహంను ఆంధ్రప్రదేశ్‌కు ఆహ్వానించారు. ఆయన సహాయంతో ఒక గ్రామాన్ని పునర్నిర్మించి దానికి బిల్లీగ్రాహం నగర్ అని నామకరణం చేశారు.

ఆయన నాయకత్వంలో అనేక బృందాలు ప్రపంచ దేశాల నుండి ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేసి ఇక్కడి జీవన విధానాలను గూర్చి తెలుసుకునేవారు. ఆ విధంగా ఆయన దర్శనం నెరవేరేది.

ఒక క్రైస్తవునిగా, సేవకునిగా, దార్శనికునిగా, నాయకునిగా డా॥ దేవానంద్ అందించిన సేవలను ప్రముఖ క్రైస్తవ నాయకులు బిషప్ జాన్ ఎ.శుభాన్ (హైదరాబాద్), మోస్ట్ రెవరెండ్ యం.జి.ఆర్.వై. బాలి (ఆర్చ్ బిషప్స్ హౌస్,సికింద్రాబాద్), బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా సెక్రటరీ రెవ. బి.జి. ప్రసాదరావు, ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ కౌన్సిల్ లిటరేచర్ సెక్రటరీ జి.ఇ. డేవిడ్, ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ రాజా జోసెఫ్ జ్యోతి తదితరులెందరో ఒక క్రైస్తవుడైన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఎదిగి క్రైస్తవ సమాజానికి చేసిన సేవలను బట్టి కొనియాడారు.

ఆయన మృతితో ఏర్పడిన లోటు ఎన్నటికీ తీరనిది. దేవుడే ఆ లోటును తీర్చి కుటుంబానికి, క్రైస్తవ సమాజానికి ఆదరణను అనుగ్రహించాలని ప్రార్థన చేద్దాం.

## డా॥ బొంతు ధనరాజు జీవిత విశేషాలు

**అమలాపురం**(తూ॥గో॥జిల్లా) : దేవుని వాక్యాన్ని సహజమై శైలిలో అతి సామాన్యులకు సహితం అర్థమయ్యే రీతిలో వాక్యాన్ని ఉన్నది ఉన్నట్టుగా బోధించే వ్యక్తిగా తన కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు కలిగిన దైవజనుడు, 'చర్చ్ ఆఫ్ క్రైస్ట్' అమలాపురం వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥ బొంతు ధనరాజు(83) కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురై ఆగష్టు 3వ తేదీ బుధవారం ప్రభువునందు నిద్రించారు. అమలాపురం జానకీపేటలోని క్రైస్తవ సమాధుల తోటలో ఆయన భూస్థాపన కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. అనేక మంది క్రైస్తవ నాయకులు, చర్చ్ ఆఫ్ క్రైస్ట్ సంఘాల సేవకులు, ఆయనను అభిమానించే క్రైస్తవేతరులు అధిక సంఖ్యలో ఆయన అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు.

ఆగష్టు 13వ తేది ఉదయం 10 గంటలకు అమలాపురం జానకీపేటలోని 'చర్చ్ ఆఫ్ క్రైస్ట్' ఆలయంలో డా॥ ధనరాజు స్మారక కూడిక కుటుంబ సభ్యులు, చర్చ్ ఆఫ్ క్రైస్ట్ సంఘాల సేవకులు, క్రైస్తవ నాయకులు అనేక మంది పాల్గొనగా ఎంతో ఘనంగా జరిగింది.

**జననం మరియు కుటుంబం :** బొంతు వీరా స్వామి, మీరమ్మ దంపతులకు ఆయన 1928 జనవరి 10వ తేదీన జన్మించారు. 1954 ఫిబ్రవరి 15న వివాహం జరిగింది. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెను దేవుడాయనకు అనుగ్రహించారు. వీరందరికీ వివాహాలైపోయాయి. డా॥ ధనరాజుకు ఏడుగురు మనుమలు, మనుమరాండ్రు.

1943–1947 మధ్య రెండవ ప్రపంచ యుద్ధకాలంలో 'ఇండియన్ ఎయిర్‌ఫోర్స్'లో సిఫాయిగా పనిచేశారు. 1947 నుండి 1963 వరకు మద్రాసు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖలో రేడియో టెలీకమ్యూనికేషన్స్ ఆఫీసర్‌గా పనిచేశారు. భారత సైనిక విభాగం నుండి 1962 అక్టోబర్‌లో జరిగిన చైనా యుద్ధంలో పాల్గొనవలసినదిగా ఉత్తర్వులు రాగా ధనరాజు ఆ యుద్ధంలో జరిగిన హెలీకాప్టర్ ప్రమాదంలో ప్రాణాలతో బ్రతికి బయట పడ్డారు.

**విద్యాభ్యాసం :** డా॥ ధనరాజు 1957లో ఆంధ్రా యూనివర్శిటీ మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. సాంకేతిక విద్యలో రేడియో&కమ్యూనికేషన్స్ ట్రైనింగ్ పూర్తిచేశారు. అలహాబాదు ఓరియంటల్ బైబిల్ కాలేజీలో వేదాంత విద్యను అభ్యసించారు. అలాగే నెల్లూరులోని రామాయపట్నం అమెరికన్ బాప్టిస్ట్ మిషన్‌లో థియాలజీ ఆఫ్ బైబిల్ డివినిటీలో డిగ్రీ పూర్తిచేశారు. అమెరికాలోని వాషింగ్‌టన్ డీసీలో డాక్టర్ ఆఫ్ డివినిటీ పొందారు.

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం జానకీపేటలో 'చర్చ్ ఆఫ్ క్రైస్ట్ & సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్' ను స్థాపించి దైవ సేవకునిగా, సంస్థ డైరెక్టర్‌గా సుమారు 40 సంవత్సరాలు వివిధ రకాలైన ఆధ్యాత్మిక, సామాజిక పరిచర్యలందించారు. దేశ విదేశాల్లో అనేక సువార్త సభలలో, సంఘాల్లో, టి.విల్లో వేలాది మందికి సువార్త ప్రకటించి, అమలాపురంతోబాటు అనేక ప్రాంతాలలో క్రీస్తు సంఘాలు స్థాపించిన అలుపెరుగని సువార్త యోధుడు డా॥ ధనరాజు.

**ఇతర క్రైస్తవ సేవలు :** బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా అమలాపురం శాఖకు ప్రెసిడెంట్‌గా ఆయన సేవలందించారు. క్రైస్తవ వివాహ పట్టాదారులుగా అనేక క్రైస్తవ వివాహాలు చేశారు. 'క్రీస్తు సంఘ సందేశం' అనే కార్యక్రమం ద్వారా విస్సా టి.విలో ప్రతి మంగళవారం ఉదయం 7 నుండి 7:30 వరకు దేవుని వాక్యాన్ని బోధించేవారు.

**స్థాపించి నడిపించిన సంస్థలు :** డైరెక్టర్‌గా, సెక్రటరీ &కరెస్పాండెంట్‌గా ఆయన సేవలందించిన సంస్థలు 'చర్చ్ ఆఫ్ క్రైస్ట్ &సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్', 'ఎలీమ్ చిల్డ్రన్ హోమ్'(అనాధాశ్రమం), 'ఎలీమ్ విద్యా నికేతన్ (ఇంగ్లిష్ మీడియం) హైస్కూల్', 'ఎలీమ్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్'(ఐటిసి), 'ఎలీమ్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్' (బి.యిడి కాలేజ్), 'ఎవెలిన్స్ హైస్కూల్'(తెలుగు మీడియం), 'ఎలీమ్ డే కేర్ స్కూల్స్', 'ఎలీమ్ బైబిల్ స్కూల్', 'మెర్సీ హాస్పిటల్', 'ఎలీమ్ ఏజ్డ్ హోమ్', 'ఎలీమ్ బ్లైండ్ స్కూల్', 'ఎలీమ్ లెప్రర్స్ సెంటర్' (పెద్దాపురం).

**ఇతర సేవలు :** 1977 నుండి 1996 వరకు రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా, సెక్రటరీగా సేవలందించారు. 2001నుండి అమలాపురం లయన్స్ క్లబ్ కు కూడా ఆయన సేవలందించారు. అంతమాత్రమే కాకుండా వైజ్‌మెన్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆఫ్ అమలాపురంలో 1986–87 సెక్రటరీగాను, 1988–89 ప్రెసిడెంట్‌గాను, 1995–96 డిస్ట్రిక్ట్ గవర్నర్‌గాను సేవలందించారు. అమలాపురం బిల్డింగ్ సొసైటీకి ప్రెసిడెంట్‌గా కొంతకాలం సేవలందించారు. అమలాపురం టౌన్ బ్యాంక్ కు ఆయన చార్టర్ మరియు బోర్డాఫ్ డైరెక్టర్‌గా పనిచేశారు. అమలాపురం ఏరియా ఆసుపత్రి అడ్వైజరీ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

**సామాజిక సేవలు :** వరదలు, తుఫానులు సంభవించిన పరిస్థితుల్లో బాధితులకు వివిధ రకాల సహాయాలందించారు. 1993 మహారాష్ట్ర లాతూర్, ఇటీవల గుజరాత్‌లో సంభవించిన భూకంప బాధితులను వ్యక్తిగతంగా కలిసి ధన, వస్త్ర, ఆహార, సామగ్రి తదితర సహాయాన్నందించారు. 2005లో సునామీ బాధితులకు బోట్లు, వలలు, వంట పాత్రలు, వస్త్రాలు, దుప్పట్లు తదితరమైన పంచిపెట్టారు. అంతమాత్రమే కాకుండా వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్ళు కూడా పంచిపెట్టారు.

**విదేశ పర్యటనలు :** యుఎస్ఎ, కెనడా, వెస్ట్ జర్మనీ, బెల్జియం, ఫ్రాన్స్, స్విడ్జర్లాండ్, ఇంగ్లాండ్, హాలెండ్, మలేషియా, సింగపూర్ తదితర దేశాలలో రోటరీ, లయన్స్, వైజ్‌మెన్ క్లబ్ తరఫున సుమారు 20 పర్యాయాలు పర్యటించారు.

ఎనిమిది పదుల వయస్సు దాటినా నవ యువకునిలా పరుగులుతీసే చురుకుదనం, వ్యవహార శైలి నేటి యువతరానికి మేల్కొలుపు. ఆయన విడిచి వెళ్ళిన ఆదర్శ జీవితం మనకు ఆశీర్వాదకరం. కుటుంబానికి, సంఘానికి, సంస్థకు, సమాజానికి ఆయన లేని లోటు ఎవ్వరూ తీర్చలేనిది. దేవదేవుడే ఆ లోటును తీర్చి కుటుంబాన్ని, సంఘాన్ని, సంస్థను ఓదార్చి, బలపరచి నడిపించాలని మనమంతా ప్రార్థించాలి.

### 'హోప్ మినిస్ట్రీస్' ద్వారా జరుగుచున్న జైలు పరిచర్యల కొరకు ప్రార్థించండి

ప॥గో॥జిల్లా నర్సాపురం 'హోప్ మినిస్ట్రీస్' (ప్రిజన్ మినిస్ట్రీస్) ద్వారా జిల్లాలోని జైళ్ళలో ఖైదీల మధ్య జరుగుతున్న సేవాపరిచర్య కొరకు, పరిచర్య చేయుచున్న సంస్థ అధినేత సహో॥ సి.యం.ఆర్ చార్లీబాబు మరియు కమిటీ సభ్యుల కొరకు ప్రార్థించండి. పరిచర్యలో స్వయంగా గాని, సహాయమందించుట ద్వారా గాని పాల్గొనదలచినవారు

సెల్ : 9866203880(చార్లీబాబుగారు) కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకొనవచ్చును.

### పాలకొల్లులో జరిగిన క్రైస్తవ పుస్తక ప్రదర్శన

ఆగష్టు 9 నుండి 15వ తేదీ వరకు స్థానిక మున్సిపల్ ఓపెన్ థియేటర్ నందు 'బ్యూటిఫుల్ బుక్స్' వారి క్రైస్తవ పుస్తక ప్రదర్శన జరిగింది. ఎంతో మంది క్రైస్తవులు, క్రైస్తవేతరులు సహితం ఈ ప్రదర్శనకు విచ్చేసి ఆధ్యాత్మిక వాంగ్మయాన్ని ఎంతో ఆసక్తిగా కొనుక్కున్నారు. వివిధ రకాల ఆంగ్ల, తెలుగు తదితర భాషల బైబిళ్ళు వివిధ సైజులలోను, బైబిలు కామెంట్రీలు భక్తుల జీవిత చరిత్ర పుస్తకాలు, సుమధుర సంగీతంతో కూడిన అనేక ఆడియో, వీడియో క్యాసెట్‌లు, సీడీలు, చిన్న పిల్లలకు యౌవనులకు ఉపయోగపడే బైబిల్ కథల పుస్తకాలు మొదలైనవే కకుండా బైబిల్ కవర్స్, వివిధ వాక్యాలు, బైబిల్ బొమ్మలు గల స్టిక్కర్స్, కీచైన్స్, అలంకరణ వస్తువులు, బ్యాగులు తదితరమైనవన్నీ ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి కూడా అనేకులు ఈ ప్రదర్శనకు విచ్చేసి తమకు కావలసినవి కొనుగోలు చేశారు.

### 40 వసంతాల వివాహోత్సవ శుభాకాంక్షలు

మీ దాంపత్య జీవితం
నిండు నూరేళ్ళు అన్యోన్యంగా
సాగాలని ఆ దేవదేవుని
ప్రార్థిస్తూ...

బ్రదర్ మధిర లియోనార్డ్ సెబాస్టిన్
పాస్టర్ మారే సాల్మన్‌రాజు
బ్రదర్ జి. నాగేశ్వరరావు
& ఫ్యామిలీ (రాజమండ్రి)
సలీమ్ షేక్, మాబ్‌జాని షేక్
పాస్టర్ సూరే జార్జి


రత్నం ఫ్రాన్సిస్, మిఖాయేలమ్మ
విజయవాడ

# దైవ సేవకులు దేవునిని మాత్రమే మోయాలి

## పాలకొండ పాస్టర్ల సమావేశంలో డా॥ ఐజయా

లయన్ జానీ రాయ్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'

**పాలకొండ** (శ్రీకాకుళం) : పాస్టర్ జాన్ పాల్ ఆధ్వర్యంలో, 'పాలకొండ పాస్టర్స్ ఫెలోషిప్' మండల అధ్యక్షులు రెవ. ఎస్.బర్నబాస్ అధ్యక్షతన జూలై 15వ తేదీన నూతనంగా నిర్మించబడిన ఆలయ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా, సందేశకునిగా 'శాంతి మార్గం' అధ్యక్షులు రెవ. డా॥ జి.ఐజయ హాజరై రిబ్బన్ కట్ చేసి ఆలయ ప్రతిష్ఠారాధన చేశారు. ఈ ఆలయం అనేకులకు రక్షణకరంగాను, దేవుని నామానికి మహిమకరంగాను ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు.



**రిబ్బన్ కట్ చేస్తున్న డా॥ ఐజయా చిత్రంలో రెవ. బర్నబాస్, పాస్టర్ జాన్‌పాల్ తదితర్లు**

ఆ రోజు మధ్యాహ్నం జరిగిన పాస్టర్ల సమావేశంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన దైవజనులు పాల్గొన్నారు. 'పాలకొండ పాస్టర్స్ ఫెలోషిప్' సహకారంతో జరిగిన ఈ సమావేశంలో డా॥ ఐజయా మాట్లాడుతూ మందసం దేవునికి, మందసం మోత కర్రలు దైవసేవకులకు చిహ్నంగా ఉన్నాయని, నల్ల తుమ్మ కర్రతో చేయబడిన మోత కర్రలను బంగారంతో పొదిగినట్లు క్రీస్తు స్వారూప్యంలోనికి మనలను పరిశుద్ధాత్ముడు పొదుగుచున్నారన్నారు. వాటిని మందసం మోయడానికి మాత్రమే వాడాలన్నారు. అవి ఎల్లప్పుడూ మందసాన్ని అంటిపెట్టుకొని ఉండాలన్నారు.

సభాధ్యక్షులు రెవ.బర్నబాస్ మాట్లాడుతూ మండలంలోని పాస్టర్స్ అంతా ఇలా ఐక్యంగా కొనసాగడం ఆశీర్వాదకరమని, జిల్లా వ్యాప్తంగా జిల్లా అధ్యక్షులు రెవ.డీవస్వీఎస్ కుమార్ ఆత్మీయ నాయకత్వంలో పలు కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.

# సేవకులకు ప్రోత్సాహమందిస్తున్న

## 'న్యూ ఇండియా చర్చ్ ఆఫ్ గాడ్'

**నర్సాపురం**(ప॥గో॥జిల్లా) : ప్రపంచ వ్యాప్తంగా సుమారు 3వేల సంఘాలు కలిగిన 'న్యూ ఇండియా చర్చ్ ఆఫ్ గాడ్' (ఎన్ఐసిజి) అనేక మంది సేవకులకు అనేక సంవత్సరాలుగా ప్రతి నెలా ₹.750/- సహాయంతో సంఘ పరిచర్యను ప్రోత్సహిస్తున్నట్లు ఆ సంఘ ప్రాంతీయ సేవకుడు ఎ. సుగుణపాల్ తెలిపారు. సంపూర్ణ సేవకులైయుండి సంఘాన్ని నడిపించుకుంటూ ప్రతి ఆదివారం సంఘ కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ఉన్న సంఘాలేవైనా 'న్యూ ఇండియా చర్చ్ ఆఫ్ గాడ్' నుండి సహాయాన్ని పొందవచ్చని, అయితే పాస్టర్లు తప్పనిసరిగా బైబిల్ ట్రైనింగ్ పొంది, సర్టిఫికేట్ కలిగినవారై ఉండాలని, తమ చర్చి ముందు 'న్యూ ఇండియా చర్చ్ ఆఫ్ గాడ్' అనే బోర్డును తప్పనిసరిగా పెట్టుకోవలసి ఉంటుందని సుగుణపాల్ తెలిపారు. నర్సాపురం, పాలకొల్లు, యలమంచిలి, ఆచంట, పోడూరు తదితర మండలాలకు తాను ఏరియా పాస్టర్‌గా ఆ సంఘం తరపున పనిచేస్తున్నట్లు ఎవరైనా సంఘ నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేయుటకు ఇష్టపడేవారుంటే తమను సంప్రదించవచ్చన్నారు.

ఎన్ఐసిజి స్టేట్ ఓవర్‌సీర్‌గా రెవ.డా॥ పి.పి.జాన్సన్ ఉన్నారని, ఈ సంఘ వ్యవస్థాపకులు రెవ. డా॥ ఆర్.అబ్రహాం చెన్నైలో ఉంటారని సుగుణపాల్ తెలిపారు.

# మొట్టమొదటిసారిగా 'లోగోస్ హోప్' భారత పర్యటన

***(మొదటి పేజీ తరువాయి)*** గుంటూరు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా వేల సంఖ్యలో పర్యాటకులు విచ్చేసారు. 3వ తేదీన ఓ.యం ప్రేయర్ పార్టనర్స్ సమావేశం, 4వ తేదీన స్త్రీల సమావేశాలు జరిగాయి.

7వ తేది ఆదివారం ఊహించని రీతిలో జనసంద్రం పోర్టును ముంచెత్తడంతో పిల్లాపాపలతో వచ్చినవారు కాస్త ఇబ్బంది పడ్డారు. జనం మధ్య తోపులాట, గొడవలతో ఉద్రిక్తత నెలకొనడంతో పుస్తక ప్రదర్శన నిలిచిపోయింది. వేలాది మంది పర్యాటకులు నిరాశతో వెనుదిరిగారు. అనేకులు మరుసటి రోజు వరకు విశాఖలో బసచేసి వెళ్ళడంతో 8వ తేదీన క్రొత్తగా వచ్చినవారు వెరసి టిక్కెట్ల కొరకు పెద్ద క్యూలైన్ ఏర్పడి కంటెయినర్ టెర్మినల్ ప్రాంతమంతా జనంతో క్రిక్కిరిసిపోయింది. దీని విషయమై మా ప్రతినిధితో ఓ.యం. ప్రతినిధులు మాట్లాడుతూ ఇంత భారీ ఎత్తున పర్యాటకులు రావడంతో పోర్టు వారు అభ్యంతరం వ్యక్తం చేయడం, ఈ విషయమై వారితో చర్చించే లోపే ఇదంతా జరిగిందని, టిక్కెట్లు తీసుకున్న వారిని నిరాశ పరచకుండా ఆ పరిస్థితికి తగ్గట్టుగా సమయం పాటించామన్నారు.

ఓయం చర్చెస్ రిలేషన్ కోర్డినేటర్ అనిల్ కేకే మాట్లాడుతూ 'లోగోస్ హోప్' ద్వారా విశాఖ నగరంలో పలు చోట్ల మెడికల్ క్యాంపులు నిర్వహించారని, అనాధాశ్రమాలు సందర్శించి వారికి ఉచితంగా చక్కని పుస్తకాలిచ్చారన్నారు. ఇతర ప్రాంతాల్లో 15 పాఠశాలల లైబ్రరీ కొరకు పుస్తకాలిచ్చారని, బైబిల్ స్కూళ్ళకు అవసరమైన బుక్ మెటీరియల్ ఇచ్చారన్నారు. ఎయిడ్స్ రోగుల మధ్య పనిచేస్తున్నవారికి ఒక రోజు ట్రైనింగ్ నిర్వహించారని, పలు ప్రాంతాల్లో 10 నీటి శుద్ధి యంత్రాలు ఇచ్చారన్నారు.

'లోగోస్ హోప్'ను 77 వేలమంది సందర్శించారు. రాజకీయ నాయకులు, గవర్నమెంటు అధికారులు కలసి సుమారు 3 వేల మంది దర్శించారు. మొత్తంమ్మీద ఈ నౌకను సుమారు 80 వేల మంది సందర్శించినట్లు అంచనా. ఈ నౌక ఆగష్టు12న ఇక్కడ నుండి బయలుదేరి మలేషియాకు వెళ్ళింది. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు పర్యటించి అనేకులకు మంచి వాఙ్మయం, వివిధ సేవలు అందజేస్తున్న ఈ నౌక, దీనిలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రయాణమంతటిలో దేవుడు క్షేమాన్ని అనుగ్రహించునట్లు ప్రార్థన చేద్దాం.

**'మీరు 'క్రైస్తవ సమాజం' సంవత్సర చందా ₹ 150/- రెన్యువల్ చేసారా?**
**'క్రైస్తవ సమాజం' మీరు చెల్లించే చందా మరియు ప్రకటనలపై వచ్చే సొమ్ముతో మాత్రమే నడిపించబడుతోందని మరువకండి. మీ సంవత్సర చందా చెల్లించి పత్రిక నిరంతరాయంగా ప్రచురించబడటానికి సహకరించండి.**

# ఇదే మా ప్రార్థన

**మా కన్నులలో వెలుగుతున్న దీపానివి నీవు**
**మా హృదయాలలో నిండియున్న**
**మనోహర రూపం నీవు**
**మా హృదయాలు అను నిత్యం గానం**
**చేసెడి పాటవు నీవు**
**అనుదినం మా కన్నుల నీరు తుడుస్తూ...**
**అనుక్షణం... మాతోడుండే దైవానివి నీవు**
**అనుదినం నీ మమత మాపై కురిపిస్తూ**
**నీ నిండైన ప్రేమతో మా జీవితంలో**
**చిరునవ్వుల దివ్వెల్ని కరుణతో వెలిగించెడి**
**కరుణామయుడవు నీవు**
**అల్ఫ, ఓమెగలో అనుదినం దినదినం**
**అనునిత్యం నీ సమతా మమతల**
**సుందర సుమధుర శుభకర సుధాలావణ్య**
**నిర్మల శాంతి కల్యాణ సత్య సుమనోహర**
**సురూపాన్ని చూస్తూ నీ కాలం అంచులపై**
**నడిచే మానవ మాత్రులం మేము**
**నీ పరిశుద్ధాలయ ప్రాంగణంలో**
**చిరు దివ్వెలుగా వెలగాలనే**
**మా ప్రార్థన ప్రభూ!**

**స్వీటీ ప్రజ్వల**
**బి.ఎస్సీ., బి.యిడి.,**
**ఏలూరు**




- ప॥గో॥జిల్లా నర్సాపురం చలవపేట వాస్తవ్యులు బిషప్ లింగోలు సత్యంగారి మనుమడు యానీ(5) క్యాన్సర్ వ్యాధితో బాధపడుచున్నాడు. దేవుడు ఆ చిన్న బిడ్డను కనికరించి సంపూర్ణ స్వస్థతను అనుగ్రహించునట్లు ప్రార్థించండి.
- కృష్ణా జిల్లా విజయవాడ వాసి గూడేల చంద్రశేఖర్ కుటుంబం శోధనల నుండి విడిపించబడునట్లు.
- బల్లా వరలక్ష్మి విగ్రహారాధనలు మానివేయునట్లు.
- 'క్రైస్తవ సమాజం' ఏలూరు ప్రత్యేక ప్రతినిధి డి. ఉదయ భాస్కర్ కుమారుడు విశేష్ ఉదయ్ సంపూర్ణ ఆరోగ్యం కొరకు.
- ప॥గో॥జిల్లా ఏలూరు సత్రంపాడుకు చెందిన 'విన్ అవర్ నేటివ్స్' సంస్థాధినేత రెవ. పి. జీవన్ కుమార్ వాక్యపరిచర్య నిమిత్తమై మలేషియా వెళ్ళియున్నారు. ప్రయాణాల కొరకు, ఆత్మ నడిపింపు కొరకు.
- విజయవాడలో సెప్టెంబరు 1వ తేదీన జరగనున్న సీఎస్ఐ బిషప్ డా॥గోవాడ దైవాశీర్వాదం సతీమణి 60 వసంతాల వేడుక మరియు స్త్రీల పరిచర్య కొరకు.
- పశ్చిమగోదావరి జిల్లాలో జరుగుచున్న 'యేసే పరిష్కారం' టి.వి పరిచర్య ప్రసారాలు నిరంతరాయంగా కొనసాగునట్లు.

# అక్కసుతో అభివృద్ధిని అడ్డుకుంటున్న కొందరు సేవకులు

## సమాధుల కమిటీ పేరుతో తెరపైకి 'కుల చిచ్చు'

## దైవ సేవకుల్లో చిత్తశుద్ధి లోపించిందంటున్న విశ్వాసులు

డి. ఉదయ భాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', ఏలూరు

**ఏలూరు** (ప॥గో॥జిల్లా) : ఏలూరు క్రైస్తవ సమాధుల తోట వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. సమాధుల తోట అభివృద్ధి కమిటీ పేరు చెప్పి సేవకుల మధ్య ఐక్యత కొరవడింది. అభివృద్ధికి నడుం బిగించిన వారిపై సభ్య సమాజం తలదించుకునే విధంగా విమర్శలు గుప్పిస్తూ దైవసేవకులు తమ స్థాయిని మరిచి ప్రవర్తిస్తున్న తీరు విశ్వాసుల్లో ఆందోళన కలిగిస్తోంది. సమాధుల కమిటీ పేరుతో సేవకుల నడుమ కులాల కలహం రేగింది. ఎవరి కులాన్ని వారు బలపరచుకునే రీతిలో రహస్య సమావేశాలు, విడివిడి చర్చలు జరుపుతూ, పథకాలు రూపొందిస్తున్నారు. క్రైస్తవేతరులు సైతం వీరి వైఖరిని చూచి ముక్కున వేలేసుకుంటున్నారు. సమాధుల కమిటీ పేరు చెప్పి లక్షలు బుక్కిన వారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండగా, నూతనంగా గత ఏడాది ఏర్పడిన కమిటీ సభ్యులు మాత్రం తమ ఆదిపత్యపు పోరును ప్రదర్శిస్తున్నారు. ఎవరికి ఇష్టం వచ్చినట్లుగా వారు కమిటీలు వేసుకుని రిజిస్టర్ చేయించుకుని, మా కమిటీ నిజమైందని ఒకరు, మా కమిటీలో అన్ని వర్గాల వారు ఉన్నారు కాబట్టి ఇదే యదార్థమైన కమిటీ అని ఇంకొకరు వాదులాడుకుంటూ అభివృద్ధికి ఆటంకం కలిగించేలా ప్రవర్తిస్తున్నారు.

అసలు ఈ కమిటీల్లోని వారంతా ఇంత కాలం చనిపోయినవారి బంధువుల వద్ద వసూలు చేసిన సొమ్ములకు కక్కుర్తిపడి, కమిటీలో పదవుల కోసం ఎగబడుతున్నారే తప్ప నిజమైన అభివృద్ధి ఆశించి కాదని, కొందరు సేవకులు గుసగుసలాడుకుంటున్నారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా చిత్తశుద్ధితో సమాధుల తోటను అభివృద్ధిచేద్దామనుకునే వారికి ఎవరూ సహకరించకపోగా పత్రికా సమావేశాలు ఏర్పాటు చేసి, అబద్ధపు ప్రకటనలు గుప్పిస్తూ మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఇటీవల నగరంలో ఒక దేవాలయంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో ఎన్నో విషయాలు వెలుగు చూసాయి. చాలా మంది సేవకులు తమ తమ స్థాయిని దిగజార్చుకుని బహిరంగంగా బూతులు తిట్టుకుంటూ వీధి రౌడీల్లా ప్రవర్తించిన తీరు ప్రతి ఒక్క క్రైస్తవుణ్నే కాకుండా అన్యులను సహితం ఆశ్చర్యానికి గురిచేసింది. ధర్మం, న్యాయం పక్షంగా నిలవాల్సిన క్రైస్తవ నాయకులు కులాలకు, కట్టుబాట్లకు లొంగిపోయి ఎటూ మాట్లాడకుండా మౌనం వహించారు. అభివృద్ధికి ఎవరూ సహకరించకపోగా, పదవులకు ఆశపడి తమ స్వార్ధ ప్రయోజనాలకోసం సేవకుల మధ్య చిచ్చు పెడుతున్నారు. అసలు సేవకుల నడుమ ఇన్ని యూనియన్లు అవసరమా అని ఎవరైనా ప్రశ్నిస్తే దానికి ఎవరూ సరైన సమాధానం చెప్పరు. జిల్లా అంతటికీ ఆదర్శంగా నిలవాల్సిన స్థానిక సేవకులు ఇలాంటి వివాదాల్లో చిక్కుకుని తమ విలువలను, విలువైన సమయాన్ని కోల్పోతున్నారు.

ఇప్పటికే 'పాస్టర్స్ కౌన్సిల్' ఆధ్వర్యంలో సమాధుల తోట కొంత మేర అభివృద్ధి జరిగింది. మళ్ళీ జిల్లా అధికారులను కలిసి ఇంకొంత మేర అభివృద్ధికి నిధులు విడుదల చేయించారు. ఇప్పటి వరకు ఎవరూ చేయని విధంగా ఎవరో ఒకరు చేస్తున్నారు కదా వారికి సహకరిద్దాం అని ఆలోచించకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ మొత్తం అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేయటం బాధాకరమని నగరంలో అందరూ చర్చించుకుంటున్నారు.

సమాధుల తోటను మైనారిటీ శాఖకు అప్పగించాలని కొందరు ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. సమాధుల తోటకు సంబంధించి ప్రభుత్వానికి ఒక్కసారి అప్పగిస్తే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయో నాయకులే ఆలోచించుకోవాలని పటువురంటున్నారు. ఇంతకాలం వసూలు చేసిన సొమ్ము ఎంత? వచ్చిన సొమ్ములతో ఏంచేశారు? ఎంత మేర అభివృద్ధి జరిగింది? వసూళ్ళు చేసిన సొమ్ముకు ఆడిట్ ఉందా? బ్యాంకు ఖాతా ఉందా? తదితర విషయాలు బయటకు తీస్తే ఏమి జరుగుతుందో వారు ఆలోచించుకోవాలి. ఒక మంచి పనికి అందరూ సహకరించాలే తప్ప ఇలాంటి నీచ రాజకీయాలు చేసి అందరికీ ఉపయోగపడే కార్యక్రమాన్ని నీరు గార్చాలని చూడడం ఎంత వరకు సమంజసమో స్థానిక విశ్వాసులంతా ఆలోచించాలి.



*మొట్టమొదటిసారి సతీసమేతంగా లండన్ మరియు గల్ఫ్ దేశాలు సువార్త పరిచర్య నిమిత్తం అక్కడివారి ఆహ్వానం మేరకు వెళ్ళి సుమారు 23 రోజులపాటు వివిధ సంఘాలలో, కూటాలలో దేవుని పరిచర్య చేసి, స్వదేశానికి క్షేమంగా తిరిగి వచ్చిన సందర్భంగా దైవజనులు పాస్టర్ యతిరాజం రూబేన్, శ్రీమతి హెమీమా రూబేన్ దంపతులను ఘనంగా సన్మానించిన 'హోలీ ఫైర్ చర్చ్'(స్టేషన్‌పేట, నర్సాపురం) సభ్యులు, సంఘపెద్దలు, క్రైస్తవ నాయకులు, బంధుమిత్రులు.*

ప్రతి క్రైస్తవుడు తప్పక చదవవలసిన ప్రత్యేకమైన పుస్తకాలు




Publisher:SHARON BOOK SHOP,Kakinada. ph:0884 2367806

## ఏలూరు సిటీ పాస్టర్స్ శాంతి యాత్ర

**ఏలూరు**(ప.గో.జిల్లా) : ప్రపంచ శాంతిని కోరుతూ ఏలూరులో ఆగష్టు 14వ తేదీన 'సిటీ పాస్టర్స్ కౌన్సిల్' వారు ర్యాలీ నిర్వహించారు. దేశ ప్రజలు శాంతి సౌభ్రాతృత్వంతో వర్థిల్లాలని కాంక్షిస్తూ ఆ రోజు ఉదయం స్థానిక పాత బస్టాండ్ సెంటర్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ వసంతమహల్, జ్యూట్ మిల్ మీదుగా ఫైర్ స్టేషన్ సెంటర్‌కు చేరుకుని అక్కడ కొంతసేపు మానవ హారంగా ఏర్పడి ప్రార్థనలు చేశారు. తమ కౌన్సిల్ ఏర్పడి మూడు వసంతాలు పూర్తయ్యిందని ఈ సందర్భంగా ప్రతి ఏటా ఆగష్టు 15న ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ఎం. పాల్ చెప్పారు.

ఈ యాత్ర ప్రధాన వీధుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలుత నగర ప్రజలంతా ఇది అన్నా హజారే మద్దతు ప్రదర్శన ర్యాలీ అనుకున్నారు. వీరు ఆలపించే భక్తి గీతాలు, చేపట్టిన ఫ్లెక్సీ బ్యానర్లను చూసి ఇది క్రైస్తవులు జరిపే ర్యాలీ అని గుర్తించారు.

ఈ ర్యాలీలో కౌన్సిల్ సభ్యులు కారుపాటి శాంతిసాగర్, సర్వేపల్లి జాన్సన్, రెవ. టి.ఎబినేజర్‌శాస్త్రి, రెవ.పి.జీవన్‌కుమార్, రత్నప్రసాద్, బి.యోహాను, ఫాదర్ జోసెఫ్, క్రిస్టియన్ రైట్స్ అధ్యక్షులు పెరికే వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ భూతి - సున్నము కొట్టిన సమాధి

*ఇందులో పేర్లన్నీ కల్పితాలే. కేవలం కథనాంశం అర్థం కావడానికి మాత్రమే వాటిని వాడామని భావించండి. దీనిని చదివినవారెవరైనా ఆ పేర్లుంటే వాళ్ళని ఉద్దేశించినవిగా భావించ రాదని మనవి.*

*రచన : ముదలియార్*

చెల్లప్పన్. ఉన్నత విద్యాభ్యాసం చేసి, అటు తరువాత పాస్టర్‌గా కొనసాగుతున్న రోజులవి. విశ్వాస సమాజం అనే పత్రికకు అతనితో పరిచయం ఏర్పడింది. పత్రిక విలేఖరి శౌరియార్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. శౌరియార్ ఆర్థికంగా పేదవాడైనప్పటికీ దేవుడు అతడికి తెలుగు, తమిళం, హిందీ, ఆంగ్లం, చతుర్భాషల్లో ప్రవేశమిచ్చాడు. నిజానికి పై పత్రిక ద్వారా వార్తలు రాసినందుకు అతనికి విప్లవ విలేకరి ముద్ర పడింది. ఈ పత్రికే శౌరియార్‌కు చెల్లప్పన్‌ను పరిచయం చేసింది. చెల్లప్పన్‌కు కీర్తి కండూతి ఎక్కువే. దేవునివైపు మనం చూస్తే ఆయన మనవైపు చూస్తాడు. (2సమూయేలు 5:10)లో 'దావీదు అంతకంతకు వర్థిల్లెను' అని పేర్కొనబడింది. ఎందుకంటే దేవుడు అతనికి తోడుగా ఉన్నందున. కాని, చెల్లప్పన్ సమృద్ధిగా తనకున్న డబ్బుతో కొన్ని పత్రికల్లో తనను తాను ఫోకస్ చేస్తూ వర్ణించి పెయిడ్ ఆర్టికల్స్ వేయించుకుంటాడు. అవకాశం చిక్కాలేగాని అరక్షణంలో 16వ పోప్ బెనెడిక్ట్ గారితో సమానంగా కిరీటం ధరించాలనుకునే అత్యాశపరుడు. సంఘాలు స్థాపించి కాదు గాని లక్షల రూపాయిలు ఖర్చుపెట్టుకొని, అనేకుల ఎదుట మోస్ట్ రెవరెండ్‌గా అభిషేకం పొందాడు. ఒకని కలిమి విస్తరించడం అతనికి మంచిదికాదని లేఖనాలు చెపుతున్నాయి. సామెతలు 3:27, హెబ్రీ 13:16 ప్రకారం జీవిస్తే నా బొచ్చెలో రాయే కదా అనుకున్నాడేమో! కమర్షియల్ మైండ్ (ఎవడెలా మునిగిపోతే నాకెందుకు నా లాభం నాకొస్తే చాలు), క్రిమినల్ మెంటాలిటీ(తనకు అడ్డ తగిలిన వారికి ఎలా దెబ్బ కొట్టాలి), పొలిటికల్ మైండ్(ఎదుటివారిని తొక్కి ఎలా పైపైకి చకచకా ఎదిగిపోవాలి) తో జీవిస్తున్నాడు. ఇతడికి స్పిరిట్యువల్ మైండ్ గాని, అట్టి ఆలోచనలు గాని ఏ కోశాన లేవు. ఆత్మ నింపుదల గురించి మాట్లాడడమే తప్ప నిజ జీవితంలో అంతా ఎంటీ(సున్న).

ఒకటి రెండు సార్లు అతడి దురాగతాలను తవ్వి తీసే ప్రయత్నాలు చేసిన విప్లవ విలేఖరి శౌరియార్‌ను తనకు కలిసొస్తాడనుకుంటే ఎదుటివాణ్ని ఏదోలా లొంగదీసుకుని అతని గ్రిప్‌లో పెట్టుకోవాలనుకునే మనస్తత్వమున్న చెల్లప్పన్ లొంగదీసుకుని అతడి(గ్రిప్) అదుపాజ్ఞల్లో పెట్టుకోవాలని శత విధాల ప్రయత్నాలు చేసాడు. శౌరియార్ లొంగినట్టే లొంగి అతడి బుద్ది తెలుసుకున్న నాటి నుండి క్రమంగా అతని దూరం పెట్టాడు. కోర్టుకెళ్ళడం కాటికెళ్ళడం ఒకటేనంటూ సామెత మనం వింటుంటాం. అలాగే ఇక లాభం లేదనుకున్న చెల్లప్పన్ అతడు రాసిన ఒకటి రెండు వార్తా కథనాలపై చీటికీ మాటికీ కోర్టుకెళ్లానని కూడా శౌరియార్‌ను బెదిరించసాగాడు. కొండకచో దైవజనుడు ఇంత విషయానికి, అంత విషయానికి కోర్టుకెళ్ళకూడదని, తన తోటివాడు తన యెడల తప్పిదము చేసిన యెడల డెబ్బది ఏళ్ళ(490) మారులు అతన్ని క్షమించాలనే వచనం చదవలేదా? అనే అనుమానం నుండి శౌరియార్ తేరుకునే సరికే మళ్ళీ గుర్తుకొచ్చింది అతడు ఆత్మీయ అంధకారంలో ఉన్నాడని, సున్నము కొట్టిన సమాధులని యేసు ఎవరిని గూర్చి అన్నాడో ఆ కోవకు చెందినవాడని. కాని అతడు కొన్ని సభల్లో, ప్రత్యేక సమావేశాల్లో బోధకులను, దైవ సేవకులను ఉద్దేశించి చెప్పిన బోధలు శౌరియార్‌కు గుర్తుకొచ్చాయి- మీసం పౌరుషానికి, అందానికి గుర్తు మనం మీసాన్ని గౌరవించుకోవాలి. దేవుని కోసం 'మీసం' త్యాగం చేసి లోకంలో ఆడంగి(నపుంసకుడు)లా ఉండాలని (మత్తయి 19:12) ప్రసంగిస్తుంటే... లోకంలో ఆకర్షణగా కనబడాలని ఈయన వీరలెవల్లో తలకు రంగేసుకోవచ్చా? నాటి పురుషోత్తమ చౌదరి మొదలు నేటి దినకరన్, బ్రదర్ విన్సన్, పాస్టర్ రాజబాబు, సువార్తరాజు, హ్యారీ గోమ్స్ (కోయంబత్తూరు) తదితర దైవజనులకు మత్తయి 19:12 గురించి తెలియదేమో అని చెల్లప్పన్ ప్రసంగాన్ని గుసగుసగా ఎద్దేవా చేస్తున్న ఆడియన్స్ నవ్వుకోవడం శౌరియార్ గమనిస్తూ... అతడు చెపుతున్నది కేవలం ఇతరులకు మాత్రమే. అతడు హిందీ సినిమా హీరోలను అనుకరించి మీసాలు తీసాడేమో తెలియదు గాని, దానికి అనుగుణంగా బోధలు చేశాడు. అంతే కాదు మీసాలైతే తీసాడుగాని లోపల ఉండాల్సినవన్నీ పుష్కలంగా ఉన్న అతని వేషధారణను గమనించి కూడా ఖండించలేని దైవ సేవకుల నిస్సహాయతను చూసి నిట్టూర్చాడు శౌరియార్. ఇలాంటి బలహీనమైన దైవ సేవకులుండబట్టే ఇలాంటివారి ఆటలు సాగుతున్నాయనుకున్నాడు...

ఇంతలోనే... పరిశుద్ధాత్మ బలమైన ప్రేరేపణ శౌరియార్‌లో ఇలాంటి వారిని నీవు కూడా వదిలేస్తే నా పక్షంగా ధైర్యంగా నిలబడేదెవరు? అంటూ...

అవును. ఇతడు మూడేళ్ళ క్రితం మోస్ట్ రెవరెండ్‌గా అభిషేకించినాయన్ని అప్పట్లో 'బోటు మల్లయ్య' గారు అని అనేవాడు. ఇప్పుడు సీడీ (కాంపాక్ట్ డిస్క్) మార్చి ఆ అభిషేకమిచ్చినాయన్నే 'బోడి మల్లయ్య' గాడు అంటున్నాడు. ఇలాంటి వారినే 'ఆషాడభూతి' అంటారు. అంతే కాదు నాకు ఒకప్పుడు సర్టిఫికెట్ అవసరమై అభిషేకించమంటే, అభిషేకించి సర్టిఫికెట్ ఇచ్చాడు. నా ద్వారానే నీవు దైవ సేవకుడివయ్యావు అంటూ నా మీద బోడి పెత్తనం చలాయించి, తన అడుగులకు మడుగులొత్తించుకోవాలనుకున్నాడు. ఇవన్నీ శౌరియార్ కళ్ళల్లో మెదిలాయి. వాస్తవానికి నన్ను స్థిరపరచి, అభిషేకించినవాడు దేవుడే(2 కొరింథీ 1:21). అయితే ఈ జులుం ఏమిటి? విలేఖరి, నామీదే ఇంతటి జులుం ప్రదర్శిస్తే ఇక సామాన్య సేవకుల మాటేమిటి? ఆలోచించసాగాడు శౌరియార్. వెంటనే దేవుడు తనకిచ్చిన తలాంతు అక్షరం. ఆయుధం పెన్నుకు పనిచెప్పడం ప్రారంభించాడు. అమాయకులు అతడి వలలో పడకుండా అవకాశం దొరికి నప్పుడల్లా జాగ్రత్తపరచడం మొదలుపెట్టాడు. చిట్టచివరిగా వింటే వింటాడు లేకపోతే ఎవరి పతనాన్ని ఎవరు తప్పించగలరు అన్నట్టుగా క్రీస్తు ప్రేమను బట్టి హెచ్చరిక విడుదల చేశాడు. అయ్యా! చెల్లప్పన్‌గారూ! అందమ్మంటే ఇందమ్మా అంటాను. నిప్పు లేనిదే పొగరాదన్నట్టుగా నా దగ్గర ఆధారాలు, సాక్ష్యాలు ఉన్నాయి. పద కోర్టుకి. నాపేరు అసలే 'శౌరి'యార్ నాకు దేవుడిచ్చిన గిఫ్ట్ 'శౌర్యం'. నా పేరులోనే వుంది. దేవుడు నా పక్షమున ఉండగా నాకు విరోధి ఎవడు? అంటూ ధైర్యంగా ముందుకు సాగాడు శౌరియార్.

## అద్భుతంగా జరిగిన గిడియన్స్ స్టేట్ కన్వెన్షన్

### బైబిళ్ళ పంపిణీలో నర్సాపురం శాఖకు రాష్ట్రంలో ప్రథమ స్థానం

*(12వ పేజీ ఫోటో1 వార్త)*

సౌత్ ఈస్ట్ స్టేట్ గిడియన్స్ కన్వెన్షన్ జూలై 8,9,10 తేదీలలో మూడు రోజులపాటు మహబూబ్‌నగర్‌లో అద్భుతంగా జరిగింది. జూలై 8,9 తేదీలలో తెలంగాణాలో రైల్ రోకో ప్రకటించినప్పటికీ ఆశ్చర్య రీతిలో దేవుడు దానిని వాయిదాతో తప్పించి, తెలంగాణాలోని మహబూబ్‌నగర్‌లో జరిగే కన్వెన్షన్‌కు ఎట్టి ఆటంకం కలగకుండా అధిక సంఖ్యలో ఎన్నడూ జరగని రీతిలో ఆశ్చర్యకరంగా జరిగిందని నర్సాపురం కేంప్ కార్యదర్శి బి. శాంసన్‌రాజు తెలిపారు.

ఈ కన్వెన్షన్‌కు రాష్ట్రం నలుమూలల నుండి 280 మంది గిడియన్స్ 100 మంది ఆగ్జిలరీ మెంబర్లు హాజరై దేవుని మహిమపరిచారు. బైబిల్ అవర్‌లో టి.వి 9 'నిరీక్షణ' కార్యక్రమం స్పీకర్ బ్రదర్ కె.ఎడ్వర్డ్ విలియమ్స్ (బెంగుళూరు) వాక్యోపదేశం చేశారు. యోనా గ్రంథంపై మాట్లాడుతూ లోతైన మర్మాలను బోధించారు.

గిడియన్స్ నర్సాపురం కేంప్ నుండి బ్రదర్ డి.దేవరాజు(ప్రెసిడెంట్), బి.శ్యాంసన్ రాజు(సెక్రటరీ), బి.ఆనందరాజు(ట్రెజరర్) కార్యవర్గ సభ్యులు బి.సామ్యేల్ జాన్, బి.మాణిక్యాలరావు, కె.కుమార రత్నం, బి.జయప్రకాశ్ కన్వెన్షన్‌లో పాల్గొన్నారు.

గిడియన్స్ బైబిళ్ళు పాఠశాల, కళాశాల విద్యార్థులకు, జైలులో ఉన్న వారికి, డాక్టర్లు, నర్సులకు పంచుతారు. హోటల్ గదులలో పరిశుద్ధ గ్రంథాలను ఉంచుతారు. అవసర, అశాంతి, కష్ట సమయాలలో వాక్యం చదవడం ద్వారా యేసు ఎవరో తెలియని ప్రజలు యేసు ప్రభువు ఇచ్చే శాంతి, నూతన జీవాన్ని తెలుసుకొని యేసు ప్రభువును తమ స్వంత రక్షకునిగా ఎందరో అంగీకరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సాక్ష్యాలున్నాయి. నేడు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సువార్తికులు రవి జకరియాస్ వంటి అంతర్జాతీయంగా గొప్ప పేరుగాంచిన దైవజనులు గిడియన్స్ వారు అందించిన బైబిల్‌ను చదవడం ద్వారా రక్షింపబడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా గిడియన్స్ చేస్తున్న పరిచర్య బహు శ్రేష్టమైనది.

భారత దేశంలో ఉన్న రాష్ట్రాలను ఏడు గిడియన్ రాష్ట్రాలుగా విభజించారు. ఆంధ్రప్రదేశ్ ఒక్క రాష్ట్రమే సౌత్ ఈస్ట్ రాష్ట్రంగా ఏర్పరచబడి, 103 గిడియన్స్ కేంప్‌లు కలిగి అతి పెద్ద స్టేట్‌గా ఉంది. రెండవ స్థానం సౌత్ స్టేట్‌గా పిలువబడుతున్న తమిళనాడు రాష్ట్రం. మన రాష్ట్రంలో 103 గిడియన్ కేంప్‌లు, 77 ఆగ్జిలరీ కేంప్‌లు, 1918 మంది గిడియోన్ సభ్యులు, 1159 మంది ఆగ్జిలరీ సభ్యులు ఉన్నారు.

**గిడియన్ నర్సాపురం కేంప్ ఘనత :**

2010-11 సంవత్సరం నర్సాపురం కేంప్ 50 వేల బైబిళ్ళు పంచి రాష్ట్రంలో 103 కేంప్‌లలో ప్రథమ స్థానం పొందిందని స్టేట్ కన్వెన్షన్‌లో నర్సాపురంకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని కేంప్ సెక్రటరీ బి. శాంసన్‌రాజు తెలిపారు.

నర్సాపురం కేంప్ సెక్రటరీ బి.శాంసన్ రాజు రాష్ట్ర కేబినెట్‌లో కోఆర్డినేటర్‌గా ప్రముఖ స్థానాన్ని పొందారు. ఇంతవరకు నర్సాపురం కేంప్ నుండి రాష్ట్ర కేబినెట్‌లో ఎవ్వరూ స్థానాన్ని పొందలేదు. జూలై 10వ తేదీ ఆదివారం చర్చ్ ఎన్‌గేజ్‌మెంట్‌లో భాగంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని అన్ని చర్చిలలో ఆదివారం ఆరాధనలో గిడియన్స్ వారే వాక్యపరిచర్య చేశారు. నర్సాపురం కేంప్ నుండి బి.శాంసన్‌రాజు, బి. మాణిక్యాలరావు, మహబూబ్‌నగర్ పట్టణంలోని దేవాలయాల్లో దేవుని వాక్యాన్ని అందించారు.

నర్సాపురం గిడియన్ కేంప్‌నందు 19 మంది గిడియన్, 13 మంది ఆగ్జిలరీ సభ్యులున్నారని, ప్రతి నెల మొదటి మంగళవారం కేంప్ మీటింగ్, మిగిలిన మంగళవారాలలో ప్రార్థనా సహవాసకూడిక నర్సాపురం రాయపేటలోగల బెరాకా ఒకేషనల్ జూనియర్ కాలేజీలో జరుగుతుందని, దేవుని వాక్యాన్ని దేవుని ఎరుగని ప్రజలకు పంచడం తమకు దేవుడిచ్చిన ధన్యతగా భావిస్తున్నామని కేంప్ ప్రెసిడెంట్ దాసరి దేవరాజు, సెక్రటరీ బొంద శ్యాంసన్‌రాజు తెలియజేశారు. 2000 సంవత్సరంలో నర్సాపురం క్యాంప్‌కు జాతీయ స్థాయిలో బైబిల్ డిస్ట్రిబ్యూషన్‌లో మొదటి స్థానం వచ్చిందని, తిరిగి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం పొందేందుకు ప్రార్థనా పూర్వకంగా సిద్ధపడుతున్నామని తెలిపారు.

## కుద్దూస్ నగర్ వీసీపీపీ ఫెలోషిప్ సమావేశం

**విజయవాడ**(కృష్ణా జిల్లా) : ఎప్పటిలాగే రెండవ బుధవారం(ఆగష్టు 10వ తేదీ) విజయవాడ కుద్దూస్ నగర్ కింగాఫ్ కింగ్స్ కరిస్మాటిక్ చర్చిలో 'విజయవాడ సిటీ పాస్టర్స్ ఫెలోషిప్' (వీసీపీపీఎఫ్) నెలవారీ సమావేశం ఉదయం 9గంటల నుండి ఒంటిగంట వరకు జరిగింది. తొలి సందేశాన్ని ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ. బందారుపల్లి అబ్రహం అందించగా, రెవ. రత్నంప్రాన్సిస్ కీర్తన 71:7 ఉదహరిస్తూ లోకానికి నేనొక వింతగా ఉన్నానని మనుష్యులు పైరూపాన్ని లక్ష్యపెడతారని, దేవుడు తనను అనేక చోట్ల బహు విధాలుగా వాడుకుంటున్నట్టు తన సాక్ష్యాన్ని వివరించారు.

పాస్టర్ రావుల పురుషోత్తం, కె. ఫిలిప్ రాజు, టీడీ పాల్, యం. రాజరత్నమయ్య, కందుకూరి కాలేబు, యం.సుందర్రావు, బహురోజ విజయకుమార్, యం. క్రిస్టాఫర్ తదితరులు హాజరైన 35 మందిలో ఉన్నారు. వద్దాది అబ్రహాం ప్రార్థనాశీర్వాదంతో కార్యక్రమం దీవెనకరంగా ముగిసింది. అనంతరం ప్రేమ విందు జరిగింది.


## 'క్రైస్తవ సమాజం'లో ప్రకటన రేట్లు

| Single Color | | Multi Color | |
|---|---|---|---|
| Ear Pannel | 500/- | Ear Pannel | 1,000/- |
| Full Page | 5,000/- | Full Page | 12,000/- |
| Half Page | 2,500/- | Half Page | 6,000/- |
| Quater Page | 1,250/- | Quater Page | 3,000/- |
| Colmn. Cm. | 30/- | Colmn. Cm. | 70/- |
| 50% Extra on basic rate for Front Page Ads. | | 50% Extra on basic rate for Front Page Ads. | |
| 25% Extra on basic rate for Back Page Ads. | | 25% Extra on basic rate for Back Page Ads. | |

For more details contact: Our Area Co-ordinator (or)
Regd. office: **Christhava Samajam**,11-6-26/1
Gandhinagar-2, **Narsapur-534 275**, W. G. dt., A. P
Mobile: **9963069484**, E-mail: csamajam@gmail.com





- ఆచార్య ఆర్మోర్ మూర్తి, డా॥ సీహెచ్ దేవానందరావు, డా॥ బొంతు ధనరాజు మృతితో దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు, బంధువులు మరియు భక్త కోటి కొరకు.
- ఆసుపత్రులు, విద్యాసంస్థలు, శరణాలయాలు, ముద్రణాలయాలు, రేడియో తదితర మైనవాటి ద్వారా జరుగుచున్న పరిచర్యల కొరకు.
- ఏలూరు, విస్సవల్లివారిపేట ఐ.బి.ఎం వ్యవస్థాపకులు డాక్టర్ వి.దైవాభిమాని పరిపూర్ణ ఆరోగ్యం కొరకు.
- ప.గో.జిల్లా నర్సాపురం మండలం వేములదీవిలో సేవచేస్తున్న దైవజనులు కొయ్యే యోసేపు గత కొన్ని రోజులుగా పెరాలసిస్‌తో బాధపడుతున్నారు. సంపూర్ణ స్వస్థత కొరకు.
- ప.గో.జిల్లా నర్సాపురం క్రిస్టియన్‌పేట వాస్తవ్యులు, ఆత్మదీపం(శుభవార్త టి.వి) వర్మ మానికురాలు, సహో॥ చదలవాడ జ్ఞానప్రకాశ్ సతీమణి శ్రీమతి మేరీ జ్ఞానప్రకాశ్‌కు ఇటీవల సర్జరీ జరిగింది. సంపూర్ణ స్వస్థత కొరకు ప్రార్థించండి.
- 'క్రైస్తవ సమాజం' పత్రికకు ఒక అత్యాధునిక ల్యాప్ టాప్ అత్యవసరం ప్రార్థించండి.
- నిజామాబాద్‌కు చెందిన జ్యోతి కుమార్ పెరాలసిస్‌తో బాధపడుతున్నారు, సంపూర్ణ స్వస్థత కొరకు. వ్యాధి కారణంగా అస్వస్థమైన ఆయన కుటుంబం కొరకు, ఆర్థిక అవసరతల కొరకు ప్రార్థించండి.
- మన సంఘాలలో, సమాజంలో కొరవడిన ఐక్యత, శాంతి, సమాధానాలు తిరిగి నెలకొల్పబడి, నామకార్థ క్రైస్తవ్యం తొలగి దేవునికి మహిమకరమైన సంఘంగా, సమాజంగా అభివృద్ధి చెందునట్లును, ఐక్యంగా సువార్తను ప్రకటించి అనేకులను దేవుని కొరకు సంపాదించువారుగా నిలుచునట్లును ప్రార్థన చేద్దాం.
- తాడేపల్లిగూడెంకు చెందిన ప్రముఖ క్రైస్తవ యువ నాయకుడు పాస్టర్ జీజే జ్యోతి ఆనంద్‌ను దేవుడు గొప్ప ప్రమాదం నుండి, ప్రాణాపాయం నుండి కాపాడియున్నాడు. వారికి, వారి సతీమణికి తగిలిన గాయాల నుండి త్వరగా స్వస్థత పొందునట్లు.
- పాలకొల్లు వాస్తవ్యులు రిటైర్డ్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్ ప్రేమానంద్‌కు ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో చెయ్యి జాయింట్ తప్పియున్నది వారి సంపూర్ణ స్వస్థత కొరకు. అలాగే ఇటీవల వారి సోదరుడు, మరియు తల్లిగారి మృతితో తీవ్రంగా కృంగియున్న వారికి ప్రభువు ఓదార్పును, ఆదరణను అనుగ్రహించునట్లు
- విజయవాడకు చెందిన దైవ సేవకుడు జాన్సన్ చౌదరి దేవుని పిలుపు మేరకు ఇండోనేషియాలోని మూడు సంఘాల్లో దేవునికి సాక్షిగాను, వాక్యపరిచర్య చేయుటకు గాను వెళ్ళుచున్నారు. భయంకరమైన తీవ్రవాదం అలుముకొనియున్న ఈ ప్రాంతాల్లో ముస్లింల మధ్య సువార్త బహు ప్రమాదకరం. అయినప్పటికీ వారు దేవునిపై భారం వేసి సొంత ఖర్చులతో అక్కడ దేవునినెరిగిన ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు ఈ నెల 30న బయలుదేరి 10 రోజుల కొరకు వెళ్ళుచుండగా ప్రార్థన సహాయం కోరియున్నారు.
- ఆగష్టు 31న ఏలూరు మన్నా చర్చి వారు నిర్వహించే చిల్డ్రన్ రిట్రీట్ ఏర్పాట్ల నిమిత్తం
- సెప్టెంబరు 1న మన్నా చర్చి ఆధ్వర్యంలో జరిగే యూత్ రిట్రీట్ కొరకు.
- గుంటూరులో సెప్టెంబరు 1వ తేదీన జరగనున్న బ్రదర్ యం.అనిల్ కుమార్ 'విడుదల' యూత్ రిట్రీట్ విజయవంతం కొరకు.
- కృష్ణా జిల్లా విజయవాడకు చెందిన పాస్టర్ కాపూరి రత్న కుమార్ ఆరోగ్యం కొరకు.

గుర్తుకొస్తున్నాయి...

# రెవ. డా॥ జోసెఫ్ మోజస్ తో నా పరిచయం

-రత్నం ఫ్రాన్సిస్, విజయవాడ

రేపు ఈస్టర్ అనగా దానికి ముందు రోజు 'రన్ ఫర్ జీసస్' భారీ కార్యక్రమం. విజయవాడ-ఏలూరు రోడ్డు. ఇసుకేస్తే రాల నట్టు క్రైస్తవ విశ్వాసులు, సేవకులు...చిన్న, పెద్ద, వృద్ధ భేదం లేకుండా అన్ని సం ఘాల వారు రెట్టించిన ఉత్సాహంతో 'భోలో క్రీస్తు మహరాజ్‌కు జై' నినాదా లతో పరుగెడుతున్న వారిలో 63 సంవ త్సరాల వయస్సున్న నేనూ చురుకుగా పరుగెడుతుండడాన్ని ఓ అజానుబాహుడైన వ్యక్తి తన కారుని సడెన్ బ్రేక్ తో నా ప్రక్కనే ఆపడం తో ఆశ్చర్యంగా అటు చూశాను. ఆయనెవరో కాదు కృష్ణా జిల్లా, విజయవాడ మహానగ రంలో బ్రదర్ అనిల్ కుమార్ 'గ్రాండ్ క్రిస్మస్' మరియు 'యేసు క్రీస్తు ఆశీర్వాద పండుగలు' వంటి కార్యక్రమాలకు కన్వీనర్‌గాను, గతంలో 'గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్' వారి పక్షాన గుంటూరు జిల్లా మొదలు శ్రీకాకుళం వరకు అనేక కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వ హించి పరిచర్య వ్యాప్తి కొరకు అవిరళ కృషి చేసి సఫలీకృతుడైన నిరాడంబ సేవకుడు రెవ. డా॥ జోసెఫ్ మోజెస్. ఫ్రాన్సిస్ అన్నా! ఈ వయ స్సులో ఇంత చురుకుగా నీవు పరుగెడుతుంటే చూడ ముచ్చటగా ఉంది. దా కారెక్కు అనగానే పరమానందంతో సున్ని తంగా నిరాక రించాను. ఈయన తో నా పరి చయాన్ని గుర్తు చేసుకున్నాను...




1994-95 సంవత్సరాల ప్రాంతంలో జోసెఫ్ మోజెస్ తన సహాయకునితో బైక్ మీద వెతుక్కుంటూ నా అడ్రస్ కనుక్కొని మా ఇంటి కొచ్చి ఫ్రాన్సిస్‌గారూ, మీ రెండవ కుమార్తె జోషి మేరి సమాధి ప్రక్కనే మా నాన్న కె. మురహరి రావు(డిఎస్‌పి) సమాధి కట్టుకోడానికి కొద్ది జాగా (మధ్యలో ఖాళీ) అడిగితే ఒప్పుకున్నాను. రెండవ సారి బ్రదర్ ఏసన్న(హోసన్న మినిస్ట్రీస్) ఆత్మీ యులు ఆసాపు సతీమణి శాంతిమతి జ్ఞాపకార్ధ కూటంలో ఈయన ప్రార్ధన చేసి, ఆదరణ మాటలు చెప్పడం, ఆ వెంటనే నేను అదే వేదిక మీద పాట పాడడానికి రెవ. జోసెఫ్ మోజస్ నన్ను పిలిచి పాట పాడించిన అనంతరం బ్రదర్ ఏసన్న ప్రసంగం నా జీవితంలో చెరగని ముద్రగా పేర్కొన వచ్చు. మూడవది విజయవాడ మాచవరంలో ఎఐసిసి నాయకులు వరద బాధితుల కొరకు ప్రసంగిస్తుంటే, స్పందించి నా జేబులో ఉన్న 150 రూపాయిలు (అప్పుడే ఎవరో పత్రిక చందాగా దానిని కట్టారు) నా వంతుగా నాయకులకిచ్చాను. దీనిని గమనించిన జోసెఫ్ మోజెస్ చలించిపోయి నన్ను ప్రక్కకు పిలిచి అందరిలో పేదవాడివైన నీవు, కనీసం తిరగడానికి సొంత మోపెడ్ కూడా లేని పరిస్థితి నీది. నీవే మొదట బాధితుల కోసం గుప్పిలి విప్పావు అని, మూడో కంటికి తెలియకుండా నాకు 500 రూపాయిలు ఇచ్చారు. ఎందరో బ్రతకడానికి సేవచేస్తున్న ఈ రోజుల్లో సేవ కోసం బ్రతుకుతున్నవారని జోసెఫ్ మోజెస్, ఆయన సతీమణి ఆనీ మోజెస్, వారి ఇవురు కుమార్తెలని ఘంటా పథంగా చెప్పవచ్చు.




రెవ. మోజెస్‌ను తన కార్యాలయంలో కలిసి 'క్రైస్తవ సమాజం' అందజేస్తున్న రత్నం ఫ్రాన్సిస్

గుంటూరు జిల్లా సత్తెనపల్లి దగ్గర గుడిపాడులో కె. మురహరిరావు(డిఎస్‌పి), శ్రీమతి వజ్రం(ఇఎస్‌ఐ)లకు 1964 ఆగష్టు 14 వ తేదిన గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో జ్యేష్ఠ కుమారుడు (ప్రీ మెచ్యూర్ బేబీ) గా అంటే జీవము లేని పిండానికి దేవుడు (యిర్మియా 1:5) జీవమిచ్చి బ్రతికించుకున్నాడు. ఆ తరువాత 4 గురు మగ పిల్లలు ఒక ఆడపిల్లకు ఆ తల్లిదండ్రులు జన్మనిచ్చారు. 1993 ఫిబ్రవరి 2 తేదిన బ్రదర్ గండి ఇశ్రాయేల్, సిస్టర్ సుజ్ఞానం (బేతేల్ అసెంబ్లీ, తాడేపల్లి గూడెం) కుమార్తె ఆనీతో పరిశుద్ధ వివాహం జరిగింది.

2000 సంవత్సరం నుండి సింగపూర్, మలేషియా, అమెరికా, కెనడా, కువైట్, దుబాయ్ తదితర దేశాలలో బలంగా దేవుని సేవలో వాడబడుచున్నారు. ప్రతి మగవాని విజయం వెనుక...అన్నట్టుగా ఈయన సహధర్మచారిణి శ్రీమతి ఆనీ మోజెస్(జాయింట్ డైరెక్టర్, గాస్పెల్ టార్చ్ ఛారిటబుల్ మిషన్, చిల్డ్రన్ హోమ్, ఓల్డేజ్ హోమ్, బైబిల్ మిషనరీ ట్రైనింగ్, ఎడ్యుకేషన్&మెడికల్ సపోర్ట్) పరిచర్యలలో అవిశ్రాంతంగా భర్తకు సహకారిణిగా వుంటూ ఎప్పుడూ నవ్వు ముఖంతో కనిపిస్తుంటారు. కీర్తన 2:8లో నుడివినట్టుగా ఈ దైవ జనుడు 6 జిల్లాల్లో 86 సంఘాలను, 38 మంది పాస్టర్లను పర్యవేక్షించడం 2 సమూ. 5:10 వచనం గుర్తుకొస్తుంది. వాస్తవానికి జోసెఫ్ మోజెస్ ఠీవి, విదేశీ పరిచర్య- తదితరాలను బట్టి ఈయనకు కోపం ఎక్కువేమో అనిపిస్తుంది. కాని నిరాడంబరుడు, నిగర్వి. ఫారిన్ ఫండ్ బాగా వస్తుందేమో? కోట్లు ఆస్థి సంపాదించి ఉండవచ్చు అని చూపరులు అనుకునే అవకాశం ఉంది. కాని తన ఇద్దరు పిల్లల పేరిట 100 రూపాయిలు బ్యాంక్ బ్యాలన్స్ కూడా లేదనేది దేవునికే తెలుసంటారు రెవ. జోసెఫ్ మోజెస్. మటన్, మసాలా, నూనె పదార్థాలకు ఆమడ దూరం ఉండే మోజెస్‌కు చికెన్, ఫిష్ కర్రీలను బాగా ఇష్టపడతారు. ఈ నెల 14న జన్మదినోత్సవం జరుపుకున్న రెవ. డా॥ జోసెఫ్ మోజెస్‌కు 'క్రైస్తవ సమాజం' ఎడిటర్ మరియు సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.




'గాస్పెల్ టార్చ్' ఓల్డేజ్ హోమ్

రెవ. మోజెస్ కుటుంబాన్ని, సంఘాన్ని, పరిచర్యలను విస్తరించుటకు కావలసిన సకల సమృద్ధిని దేవుడు దయచేయాలని 'క్రైస్తవ సమాజం' కోరుకుంటూ, దేవదేవుని ప్రార్థిస్తోంది.

'హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్' సహాయ సహకారాలతో

## నేత్ర వైద్య శిబిరం నిర్వహించిన వైజ్‌మెన్ క్లబ్

**కాళీపట్నం**(మొగల్తూరు, ప॥గో॥జిల్లా) : 'హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీ'(హెచ్‌ఎల్‌ఎమ్), కాళీపట్నం వారి సహాయ సహకారాలతో వైజ్‌మెన్ క్లబ్‌వారు ఉచిత నేత్రవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆగష్టు 10వ తేదిన కాళీపట్నం లోని హెచ్‌ఎల్‌ఎం పాఠశాలలో ఈ శిబిరాన్ని హెర్మోన్ సంస్థ ఛైర్మన్ మరియు నర్సాపూర్ వైజ్‌మెన్ క్లబ్ ప్రెసిడెంట్ రెవ. జోసెఫ్‌రాజు కొమానపల్లి ప్రారంభించారు. సుమారు 350 మంది ఈ శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకున్నారు. 70 మందికి ఆపరేషన్లు చేయించారు. 'హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్'లో ప్రత్యేక విభాగమైన కమ్యూనిటీ హెల్త్ & ఎడ్యుకేషన్(సీహెచ్‌ఇ) డైరెక్టర్ శ్రీమతి స్వర్ణగీత జోసెఫ్ కొమానపల్లి నేత్రపరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైనవారికి కళ్ళజోళ్ళు, మందులు ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆదరించి వారికి భోజన వసతి సదుపాయాలందజేశారు. వైజ్‌మెన్ డివిజినల్ గవర్నర్ డా॥శ్రీనివాస్, నర్సాపూర్ వైజ్‌మెన్ క్లబ్ సెక్రటరీ రెవ. బొందా రత్నరాజు, వైస్ ప్రెసిడెంట్ రెవ. కరిణి సోల్మన్‌రాజు, క్లబ్ సభ్యులు బ్రదర్ దాసరి దేవరాజు, ముత్యాల జోగారావు పర్యవేక్షణలో ఈ శిబిరం ఎంతో దీవెనకరంగా జరిగింది. క్యాంప్ సూపర్‌వైజర్ యం.దావీదు తదితరులు ఏర్పాట్లు చేయుటలో సహకరించారు.




నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్య బృందం. రెవ. జోసెఫ్‌రాజు కొమానపల్లి, శ్రీమతి స్వర్ణ గీత జోసెఫ్‌లతో వైజ్‌మెన్ డివిజినల్ గవర్నర్ శ్రీనివాస్ మరియు నర్సాపురం వైజ్‌మెన్ క్లబ్ సెక్రటరీ రెవ. రత్నరాజు బొందా. కళ్ళజోళ్ళు అందజేస్తున్న రెవ. జోసెఫ్‌రాజు

దేవుని పిలుపు, సేవాభారము గల ప్రతివారికి సదవకాశము

ACTS వేదాంత విద్య
ANTIOCH CENTER FOR THEOLOGICAL STUDIES

ప్రభువు రాకడ సమీపముగా ఉన్న ఈ అంత్య దినాలలో నశించుచున్న ఆత్మలను క్రీస్తులోనికి నడిపించాలని బాధ్యత, భారము మరియు సేవార్థమైన దేవుని పిలుపు కలిగిన కాపరులకు సంఘ పెద్దలకు విశ్వాసులకు గొప్ప సదవకాశము.

'యాక్ట్స్' వేదాంత విద్యా సెంటర్ ద్వారా ఆరోగ్యకరమైన సత్య సువార్త జ్ఞానము తెలుగు, ఇంగ్లీష్ భాషలలో అందించబడును.

కోర్సు ముగించినవారికి అంతర్జాతీయ గుర్తింపు పొందిన అమెరికా కాలేజి సర్టిఫికెట్ ప్రధానము చేయబడును.

కోర్సు వివరములు

C.Th - సర్టిఫికెట్ ఆఫ్ థియోలజి B.Th - బ్యాచులర్ ఆఫ్ థియోలజి
B.Min - బ్యాచులర్ ఇన్ మినిస్ట్రీస్ M.Div - మాస్టర్ ఇన్ డివినిటి
M.Th - మాస్టర్ ఇన్ థియోలజి M.Min - మాస్టర్ ఇన్ మినిస్ట్రీస్

త్వరలో ప్రారంభించబడు కోర్సులు

D.Min - డాక్టర్ ఇన్ మినిస్ట్రీస్ Ph. D - డాక్టర్ ఇన్ ఫిలసఫి

ప్రత్యేకతలు: ■ దేశ, విదేశములలోని ఉత్తమమైన ఆరోగ్యకరమైన బైబిల్ తర్ఫీదు పొంది, సేవాను భవము కలిగిన మరియు ప్రభువు పరిచర్యాభివృద్ధికై అనేకులను సిద్ధపరచాలని భారము కలిగిన అధ్యాపక బృందము. ■ చక్కటి ఆహ్లాదకరమైన A.C క్లాసు రూమ్, ప్రొజక్టర్ సహాయంతో బోధన ■ వేదాంత విద్యతోబాటు మరి కొన్ని ప్రత్యేక కోర్సులు నేర్పబడును. ■ ఉద్యోగస్తులకు, సెలవు దినములలో క్లాసులు జరుపబడును. ■ ఈ సదవకాశమును అందరు సద్వినియోగపరచుకోగలరు.

రెగ్యులర్ మరియు కరెస్పాండెన్స్ కోర్సులు కలవు. అప్లికేషన్ కొరకు రూ.100/-లు యం.ఓ/డి.డి ద్వారా చెల్లించండి.

వివరములకు మరియు అప్లికేషన్స్ కొరకు సంప్రదించండి :

Registrar, ACTS, #49A, 39-27-34/1, Marripalem, NH5, Visakhapatnam-18, Cell : 9959385657/9493615607

# ఘనంగా జరిగిన శ్రీమతి సుశీల పాల్‌రాజ్

## 75 వసంతాల జన్మదిన వేడుక

**పాలకొల్లు** (ప॥గో॥జిల్లా) : నర్సాపురం క్రిస్టియన్‌పేట వాస్తవ్యులు కీ॥శే॥ వి.బి. పాల్‌రాజ్ సతీమణి శ్రీమతి వి.సుశీల పాల్‌రాజ్‌కు 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆగష్టు 5వ తేదీన ఆమె జన్మదిన వేడుక వారి కుమారుడు వి. సుధీర్ ఆధ్వర్యంలో పాలకొల్లు క్రిస్టయన్ పేటలోని తమ గృహంలో 'ప్లాటినమ్ జూబిలీ వేడుక' ఎంతో ఘనంగా జరిగింది. ఎమ్మాయు జిడియం చాపెల్ అధ్యక్షులు టీజే సిడ్నీ అధ్యక్షతన జరిగిన ఈ స్తుతి కూడికలో దైవజనులు బ్రదర్ జే.మోహన్(నర్సాపురం) వాక్యోపదేశం చేశారు. నర్సాపురం బేతనీ సంఘ అధ్యక్షులు చదలవాడ జ్ఞానప్రకాశ్, సెక్రటరీ డా॥ ఎస్‌జె విన్స్, ఉపాధ్యక్షులు వీఎస్ సుధాకర్, పాలకొల్లు ఎమ్మాయు జిడియం సంఘ సెక్రటరీ టి.సుబ్బారావు, పెద్దలు గెడ్డం ఫిలిప్ తదితరులు పాల్గొని శ్రీమతి సుశీలకు ప్రత్యేకంగా శుభాలు తెలిపారు. సహో॥ వి. సుధీర్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా తన తండ్రి కీ॥శే॥ వి.బి. పాల్‌రాజును ఆయన జ్ఞాపకం చేసుకున్నారు.



శ్రీమతి సుశీల పాల్‌రాజ్ ఆగష్టు 5, 1936లో జన్మించారు. జనవరి 27,1955 వి.బి పాల్ రాజుతో వివాహం జరిగింది. అనంతరం 1975లో నర్సాపురం మున్సిపాలిటీ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి 1994లో పదవీ విరమణ చేశారు. భాతర సైన్యంలో పని చేసి అత్యంత క్రమశిక్షణ గల వ్యక్తిగా, ఒక మంచి సాక్ష్యం కలిగిన క్రైస్తవుడైన భర్తకు తగిన భార్యగా తన సంతానమంతటినీ ప్రయోజనకారులు తీర్చిదిద్ది, దేవుని భయభక్తులలో పెంచిన సుశీల అందరికీ ఆదర్శవంతురాలైన క్రైస్తవ మహిళ. దేవుడిచ్చిన శేష జీవితాన్ని బిడ్డల కుటుంబాల కొరకు ప్రార్థించుటకే కాకుండా తాను నివశించే ప్రాంతంలో అనేక గృహాలు దర్శించి వారి కష్టనష్టాల్లో పాలుపంచుకుంటూ, వారి కొరకు ప్రార్థించే తల్లిగా ముందుకు సాగుతున్నారు. శ్రీమతి సుశీలకు దేవుడు మరింత ఆయురారోగ్యాలిచ్చి అనేక సంవత్సరాలు ఆయన కొరకు సాక్షిగా జీవింపజేయునట్లు ప్రార్థన చేద్దాం.

# సువార్త ప్రకటనలో స్త్రీలు కూడా భాగస్వాములే

## మన్నా చర్చి స్త్రీల సదస్సులో డా॥ థెరిస్సా పాల్

**ఏలూరు**(ప॥గో॥జిల్లా) : సువార్త ప్రకటించడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని ప్రముఖ ప్రార్థనా ఉద్యమ కర్త, రచయిత్రి డా॥ థెరిస్సాపాల్ హితవు పలికారు. భారత దేశ రక్షణ కోసం స్త్రీలంతా కష్టపడి సువార్త ప్రకటించాలనే ధ్యేయం కలిగివుండాలన్నారు. ఆగష్టు 15వ తేదీన ఏలూరు మన్నా చర్చిలో నిర్వహించిన స్త్రీల సదస్సులో ఆమె ముఖ్య ప్రసంగీకురాలిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవుడిచ్చిన సర్వాంగ కవచాన్ని ధరించుకొని, సత్యమనే దట్టి కట్టుకొని పాపుల రక్షణకై భారం కలిగి పనిచేయాలన్నారు. పరిశుద్ధ లేఖనాల్లో స్త్రీల ద్వారా అనేక అద్భుత కార్యాలు, జరిగిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయని బైబిల్లోని పలు రిఫరెన్సుల ద్వారా విశదీకరించారు. చాలా మంది స్త్రీలు సువార్త ప్రకటన భారం పురుషులదేనని భావిస్తున్నారని, ఈ ఆలోచన విడనాడి సంఘ సంక్షేమం కోసం నడుం బిగించి గొప్ప సాక్షులుగా నిలవాలన్నారు. నిర్వహకులు ఊహించినదానికంటే స్త్రీలు అత్యధికంగా పాల్గొని ఎంతో భక్తి శ్రద్ధలతో వాక్యాన్ని ఆలకించారు. సదస్సుకు హాజరైన స్త్రీలందరికీ మన్నా చర్చి సంఘకాపరి రెవ. యం.ఎలీషారాజు, సహాయ సంఘ కాపరి యం. జ్యోతిరాజు ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు. గత ఏడాది కంటే ఈ ఏడాది విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభువును మహిమపరిచారు. ఈ సందర్భంగా ప్రముఖ దైవజనులరాలైన థెరిస్సా పాల్‌ను మన్నా సంఘం తరపున ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో మన్నా చర్చి యూత్ సహాయ సహకారాలందించారు. భవిష్యత్తులో మన్నా చర్చి ద్వారా జరిగే కార్యక్రమాల నిమిత్తం పాఠకులెల్లరు ప్రార్థించాలని జ్యోతిరాజు కోరారు.

## దళిత క్రైస్తవుల మానవహారం

**గన్నవరం** (కృష్ణా జిల్లా) : దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ గత నెల 29వ తేదిన గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నందు జాతీయ రహదారిపై దళిత క్రైస్తవ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మానవ హారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షులు ఎ.కమల సుధాకర్, జయరాజు, కార్యదర్శి పి.రత్నం, గుణదల సోషల్ సర్వీస్ డైరెక్టర్ ముప్పల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ELITE TAILORS
SUIT SPECIALIST
రెడీమేడ్ అంగీలు, సర్ఫ్లసులు, గర్దిల్స్, స్టోల్స్
అమ్మబడును మరియు కుట్టబడును

ప్రొ॥ బి. ప్రసాద్
డోర్ నెం: 86-10-13
అతిథి రెస్టారెంట్ ప్రక్కన
తిలక్ రోడ్, రాజమండ్రి
సెల్ : 98660 052450, 9347302375

# మొట్టమొదటిసారిగా 'లోగోస్ హోప్' భారత పర్యటన

లయన్ జానీ రాయ్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'

**విశాఖపట్నం :** ప్రపంచంలోనే అతిపెద్ద పుస్తక ప్రదర్శన నౌక జూలై 31న కొచ్చిన్ నుండి విశాఖపట్నం చేరుకుంది. ఈ నౌకలో నౌకలో 5 వేల రకాల పుస్తకాలు, ఆడియో, వీడియో మరియు ఇతర సేకరణలను ప్రదర్శనకుంచారు. విశాఖ జిల్లా కలెక్టర్ లవ్ అగ


విశాఖ తీరంలో 'లోగోస్ హోప్' వద్ద బారులు తీరిన సందర్శకులు


షిప్ లోపల సందర్శకులకు పవర్ పాయింట్ ప్రదర్శననిస్తున్న సిబ్బంది


రకరకాల పుస్తకాలను ప్రదర్శిస్తున్న వీక్షిస్తున్న విద్యార్థినీ విద్యార్థు

వివిధ విభాగాల్లో స్వచ్ఛందంగా సేవలందించేందుకు సుమారు 45 ప్రపంచ దేశాలనుండి 500 మంది సమర్పణగల కార్యకర్తలున్నారు. ర్వాల్ 'లోగోస్ హోప్'ను జూలై 31న ప్రారంభించారు. నౌకను సందర్శించేందుకు ఉభయగోదావరి, కృష్ణా, (మిగతా 11లో)



యానాంలోని రాజీవ్‌గాంధీ బాచ్‌లోని భారీ జీసస్ విగ్రహాన్ని మరియు డా॥ వైయస్ రాజశేఖరరెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన ఆడిటోరియంను ఇటీవల ఆయన సోదరి విమలారెడ్డి సంర్శించిన నాటి చిత్రాలు




విజయవాడ తాళ్ మ్యూజిక్ ప్యాలస్ ఆధ్వర్యంలో యమహా కంపెనీ వారిచే నిర్వహించబడిన కొత్త కీబోర్డ్ మోడల్స్‌పై ప్రదర్శన ఇస్తున్న యమహా కంపెనీ నిపుణుడు, వీక్షిస్తున్న సంగీత కళాకారులు. వార్త 11లో...








1 50 వేల గిడియన్ బైబిళ్ళు పంచి రాష్ట్రంలోని 103 కేంప్‌లలో ప్రధమ స్థానం పొందిన నర్సాపురం గిడియన్స్ టీమ్. మహబూబ్‌నగర్‌లో జరిగిన గిడియన్స్ స్టేట్ కన్వెన్షన్‌లో పాల్గొన్నప్పటి చిత్రం (వార్త 8లో). 2 విజయవాడలో ఆగష్టు 15న జరిగిన 'హెబ్రోన్ యూత్ రిట్రీట్'లో పిల్లలతో జెండా వందనం చేస్తున్న సీనియర్ పాస్టర్ యం.డబ్ల్యు జోబ్, ఎపిసిసి సెక్రటరీ యం.ప్రసాద్ తదితర్లు. 3 సంఘపరమైన బైబిల్ క్విజ్‌లో ప్రధమ స్థానంలో గెలుపొందిన 'షాలేము గాస్పెల్ ప్రేయర్ హాల్' వారికి షీల్డ్ అందజేస్తున్న డా॥ ఇమ్మానుయేల్, యం.డబ్ల్యు జోబ్, శ్రీమతి కస్తూరి జోబ్, కుమారి కె.హెచ్.జోబ్ తదితరులు(వార్త 5లో).
























Publisher & Owner **Vepuri Sam Sudhakar,** Printer Ponnapalli Srinivasa Rao, Printed at Creative Services, D. No. 1-1-55/3, Upstairs, Opp SBI, Narsapur-534 275, W. G. Dt., A. P. Published at 11-6-26/1, Gandhi Nagar-2, Narsapur-534 275, W. G. Dt., A. P., Editor **Vepuri Sam Sudhakar (Cell : 9963069484)**

